ప్రజాశక్తి

బుధవారం 29 అక్టోబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

గాలి వాన ఉధృతి

- మొంథా తీరాన్ని తాకడంతో పెరిగిన వర్షం
- గాలులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం
- నేడు పల్నాడు జిల్లాపై తుపాను ప్రభావం
- పంటలకు తీవ్ర నష్టం ఉంటుందని రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మొంథా తుపాను ప్రభావం వల్ల గుంటూరు, పల్నాడు జిల్లాలో మంగళవారం ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు వర్షాలు కురుస్తున్నాయి. తుపాను రాత్రి 8 గంటల సమయంలో అంతర్వేదిపాలెం వద్ద తీరాన్ని తాకిన వెంటనే జిల్లాలో గాలుల ఉధృతి పెరిగింది. పూర్తి స్థాయిలో తీరాన్ని తాకిన తరువాత గాలుల తీవ్రత మరింత పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గంటకు 90 నుంచి 110 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గాలులకు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గాలులు, వర్షం తీవ్రత పెరగడంతో జిల్లాలోని ప్రధాన రహదారుల్లో రాకపోకలను నిలిపివేస్తున్నారు. జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నారు.

మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఒక మోస్తరుగా కురిసిన వర్షం రాత్రి 8 గంటల తరువాత గాలి, వాన పెరిగాయి. కొన్నిచోట్ల ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. గుంటూరు, తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల, మంగళగిరి, తాడేపల్లిలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. రాత్రి 8 గంటల తరువాత రెండు జిల్లాల పరిధిలో పలు ప్రాంతాల్లో గాలి వాన ఉధృతి బాగా పెరిగింది. రహదారులపై జన సంచారం తగ్గింది. చలిగాలుల తీవ్రత పెరిగింది. వర్షంతో పలు పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

వినుకొండ మండలంలో నేలవాలిన వరిపైరు

గాలులకు కోతలకు సిద్ధంగా వరి నేలవాలింది. ఇదే సమయంలో భారీ వర్షాలు కూడా కురవడం వల్ల వరి కంకులు నీటిలో తేలియాడి నష్టం ఎక్కువగా ఉంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. రాబోయే 48 గంటల్లో జిల్లాలో వర్షాలు భారీగా కురిస్తే పంటలకు నష్టం అధికంగా ఉండవచ్చు. ప్రధానంగా పత్తి పూత, పిందే రాలిపోతున్నాయి. కాయలు కూడా వర్షానికి తడిసి పత్తి తీయడానికి పనికి రాకుండా పోయే ప్రమాదం

2లో

పునరావాస కేంద్రాల్లో 243 మంది : పల్నాడు కలెక్టర్

విద్యాసంస్థలకు బుధవారమూ సెలవు కొనసాగింపు

- 2 లో

మేడికొండూరులో వాగువద్ద చప్టాను పరిశీలిస్తున్న గుంటూరు కలెక్టర్

తెనాలి పట్టణంలో చెట్టును తొలగిస్తున్న సిబ్బంది

సత్తెనపల్లి మండలంలో పొలాల్లోకి నీరు చేరి ఉరకెత్తుతున్న పత్తిపైరు

పనులు కోల్పోయిన పేదల్ని ఆదుకోవాలి

- పంటలు దెబ్బతిన్న కౌల్దార్లందరికీ పరిహారం ఇవ్వాలి
- ఆత్మకూరులో వ్యవసాయ కార్మిక సంఘం పరిశీలన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

తుపాను, అధిక వర్షాల వల్ల పనులు కోల్పోయిన వ్యవసాయ కార్మికులకు, వృత్తిదారులకు, అసంఘటిత రంగ కార్మికులకు నిత్యావసర సరుకులను, కుటుంబానికి రూ.20 వేల నగదు, ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలో ఆత్మకూరులోని నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు కాలనీలో సంఘం నాయకులు మంగళవారం పర్యటించి వర్షాలు వల్ల పనులు కోల్పోయిన పేదలతో మాట్లాడారు. నెల రోజులుగా తమకు పనులు సరిగా లేవని, వర్షాల వల్ల కొద్దిపాటి పనులు కూడా కోల్పోయామని స్థానికులు చెప్పారు. కుటుంబ పోషణ కోసం

2లో

వ్యవసాయ కార్మిక సంఘం నాయకులకు సమస్యలు చెబుతున్న మహిళలు

నేడు జెడ్‌పి భేటి

మెడికల్ కళాశాలలో పిపిపి పద్ధతిని వ్యతిరేకిస్తూ వైసిపి తీర్మానాన్ని అడ్డుకోనున్న టిడిపి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం జరగనుంది. సమావేశానికి ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా అధ్యక్షత వహించనున్నారు. మొంథా తుపాను నేపథ్యంలో బుధవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించినా సమావేశం యథాతథంగా జరుగుతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఒకసారి నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత సమావేశం వాయిదా వేసే అధికారం లేదని, సభ్యులు హాజరు కాక కోరం లేకపోతే మాత్రమే వాయిదా వేస్తామని అధికార వర్గాలు తెలిపాయి.

వైసిపి నుంచి గెలిచి గతేడాది జనవరిలో ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా టిడిపిలో చేరారు. ఎన్నికల ముందు ఆమెతో పాటు ఒకరిద్దరు

2లో

సహాయ కార్యక్రమాలకు సిద్ధంగా ఉండండి

మొంథా తుపాను నేపథ్యంలో శ్రేణులకు సిపిఎం పిలుపు

ప్రజాశక్తి - సత్తెనపల్లి

మొంథా తుపానును ఎదుర్కోవడంలో, ప్రజలకు సహాయక కార్యక్రమాల్లో ప్రభుత్వాధికారులకు సహకరించేందుకు సిపిఎం శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. స్థానిక పుతుంబాక భవన్‌లో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ అధ్యక్షతన ఆ పార్టీ పల్నాడు జిల్లా విస్తృత సమావేశం మంగళవారం జరిగింది. కృష్ణయ్య మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారని, ప్రభుత్వం సరైన పద్ధతుల్లో నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులు, రైతులు దోపిడీకి గురవుతున్నారని అన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక, కూలీలు కూడా పట్టణాలకు వలస వస్తున్నారని, ఇక్కడా పనులు దొరక్కపోవడం, దొరికినా అరకొర వేతనాలతో అవస్థ పడుతున్నారని చెప్పారు. యువతకు ఉపాధి దొరక్క నిరుద్యోగం పెరుగుతోందన్నారు. సిపిఎం

2లో

మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

జాతీయ రహదారిపై వాహనాలు నిలిపివేత

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కాజా టోల్ గేట్ వద్ద భారీ వాహనాలు నిలిచిపోయాయి. తుఫాను నేపథ్యంలో మంగళవారం రాత్రి వర్షం పెరిగే అవకాశం ఉన్నందున, మంగళగిరి గ్రామీణ పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన కాజ టోల్ ప్లాజా వద్ద ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్, సిబ్బంది భారీ వాహనాలను ఆపుతున్నారు.

పెదవడ్లపూడిలో పునరావాస కేంద్రం

తుపాను ప్రభావిత ప్రజల భద్రత కోసం మండలంలోని పెద్దవడ్లపూడి గ్రామంలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక కళ్యాణ మండపాన్ని తాత్కాలిక పునరావాస కేంద్రంగా మార్చి, అక్కడకు లోతట్టు ప్రాంతాల వారు, ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను తరలించారు. ఈ కేంద్రంలో తాత్కాలిక వసతి, భోజన సదుపాయాలు, తాగునీటి ఏర్పాట్లు చేయడంతో పాటు, అవసరమైన వైద్య సహాయం అందించేందుకూ చర్యలు చేపట్టారు. సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు పర్యవేక్షిస్తున్నారు. మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిరణ్ చంద్ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు.

డాక్టర్ వెంకటరెడ్డి మృతి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ నందివెలుగు పెద్ద వెంకటరెడ్డి (79) వయసు రిత్యా అనారోగ్య కారణాలతో మంగళవారం మృతిచెందారు. ఆయన మృతి పట్ల డాక్టర్లు, పలు పార్టీల రాజకీయ నాయకులు, ప్రముఖులు సంతాపాన్ని తెలిపారు.

నెల్లూరి సూపర్ స్పెషాలిటీలో నేడు ఉచిత వైద్య శిబిరం : డాక్టర్ నెల్లూరి రమేష్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా బుధవారం నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డు లోని తమ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత ప్రముఖ జనరల్ మరియు నరాల వైద్య నిపుణులు డాక్టర్ నెల్లూరి రమేష్ మంగళవారం తెలిపారు. వైద్య శిబిరం సందర్భంగా ఉచిత ఓపి, అన్ని రకాల పరీక్షలపై 50 శాతం రాయితీ సౌకర్యం కల్పించామన్నారు. ముఖం ఒక వైపు లాగినట్లు అనిపించినా,భుజం, చేయి ఒక పక్కకు లాగినా, తడబడుతూ మాట్లాడినా బ్రెయిన్ స్ట్రోక్‌గా గుర్తించాలన్నారు. సామాజిక దక్పథంతో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరంలో మెదడు, నరముల సంబంధిత సమస్యలు ఉన్నవారు, పక్షవాతంతో బాధపడుతున్న పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో గతంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించామని, రానున్న రోజుల్లో తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్నారు.

పునరావాస కేంద్రాల్లో 243 మంది : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మొంథా తుపాను నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. కలెక్టరేట్ నుండి నిత్యం సమీక్షిస్తూ అధికారులు, సిబ్బందికి కలెక్టర్ దిశానిర్దేశం చేస్తున్నారు. విద్యుత్ అంతరాయం, తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. సహాయక చర్యల కోసం సిద్ధంగా వాహనాలు, పొక్లెయినర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని గర్భిణులను, బాలింతలను, వృద్ధులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. జిల్లాలో 190 పునరావాస కేంద్రాలు గుర్తించామని, ఆ జాబితాలో నరసరావుపేట డివిజన్‌లో 159, సత్తెనపల్లి డివిజన్‌లో 22, గురజాల డివిజన్‌లో 9 ఉన్నాయని చెప్పారు. అమరావతి, అచ్చంపేట, నాదెండ్ల,

నాదెండ్ల మండలంలో పునరావాస కేంద్రాలకు తరలింపు

రాజుపాలెం మండలాల్లోని లోతట్టు ప్రాంతాల నుంచి 243 మందిని 7 పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. అమరావతి మండలంలో 3 (అమరావతి, పెదమద్దూరు, మల్లాది), రాజుపాలెంలో 2 (గణపవరం, కొత్తూరు) అచ్చంపేట (కోగంటివారిపాలెం), నాదెండ్ల (అమీన్‌సాహెబ్‌పాలెం) మండలాల్లో ఒకటి చొప్పున మొత్తం 7 పునరావాస కేంద్రాల్లో ప్రజలకు వసతి కల్పించినట్లు తెలిపారు. మరోవైపు బుధవారం అతి భారీ

విద్యాసంస్థలకు బుధవారమూ సెలవు కొనసాగింపు

వర్షాలు కురిసే అవకాశం దృష్ట్యా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు, అంగన్‌వాడీ కేంద్రాలు సెలవును కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ప్రజలు తక్షణ సహాయం కోసం జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 08647 252999కు సంప్రదించాలని సూచించారు.

గాలి వాన ఉధృతి

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. గుడ్డిపత్తిగా మారే అవకాశం ఉంది. కంది, మొక్కజొన్న సాగు చేసిన రైతులు కూడా ఆందోళనలో ఉన్నారు. మరోవైపు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో బుధవారం కూడా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదు అవుతాయని అధికారులు ప్రకటించారు. తుపాను ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. పల్నాడు జిల్లాపై తుపాను ప్రభావం బుధవారం ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. మంగళవారం గాలులకు నరసరావుపేట– హైదరాబాద్ మధ్య రావిపాడు వద్ద భారీ వృక్షం నేలకూలింది. పిడుగురాళ్ల, వినుకొండ ప్రాంతంలో భారీ వర్షం నమోదవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

పునరావాస కేంద్రాల్లోని పేదలకు రెడ్‌క్రాస్ బాసట

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న పేదలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మంగళగిరి సబ్ బ్రాంచ్ ప్రతినిధులు బాసటగా నిలిచారని నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కె.శకుంతల అన్నారు. మొంథా తుపాను నేపథ్యంలో నగరప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న పేదల కోసం ఎంటీఎంసీ ఆధ్వర్యంలో 24 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయగా వీటిల్లో మంగళవారం సాయంత్రం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంగళగిరి సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్, కొత్తపేట బీఆర్ నగర్ మోడల్ ప్రైమరీ, హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. నగరపాలకసంస్థ అడిషనల్ కమిషనర్ కె.శకుంతల మాట్లాడుతూ పునరావాసకేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వారికి ప్రభుత్వం తరపున అన్ని వసతులు కల్పించామని, అయితే,

పునరావాస కేంద్రాల్లో దుప్పట్లు పంపిణీ చేస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

ఆపదలో వున్నవారిని ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకువస్తుండడం హర్షణీయమన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ మంగళగిరి సబ్ బ్రాంచ్ చైర్మన్ అనిల్ చక్రవర్తి ఇసునూరు మాట్లాడుతూ పునరావాస కేంద్రాలకు కట్టుబట్టలతో వచ్చిన పేదలకు తక్షణ సాయంగా రూ.60 వేల వ్యయంతో 300 మందికి దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంగళగిరి సబ్ బ్రాంచ్ వైస్ చైర్మన్ గాజుల శ్రీనివాసరావు, సెక్రటరీ అండ్ ట్రెజరర్ అందె మురళీమోహనరావు, జి.నాగరాజు పాల్గొన్నారు.

పనులు కోల్పోయిన పేదల్ని ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

అప్పులు చేస్తున్నామని, అయినా తమను పట్టించుకునేవారు లేరని వాపోయారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తుపాను వల్ల మల్లెపూల తోటలు, వరిపైరు, నిమ్మ తోటలు, పత్తి పొలాలు దెబ్బతిన్నాయని, వీటిని సాగు చేస్తున్న కౌలురైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. చేతికందివచ్చిన పంటమొత్తం నీటిపాలైందని, వీరందరికీ కౌలుగుర్తింపు కార్డుతో సంబంధం లేకుండా ప్రభుత్వం సాయం చేయాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇ.అప్పారావు, నాయకులు అప్పలస్వామి, సిఐటియు మండల కార్యదర్శి యు.దుర్గారావు పాల్గొన్నారు.

పంటల సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి - వెల్దుర్తి

పంటల రక్షణపై మండలంలోని మండాది, బోదెలవీడు గ్రామాల్లో రైతులకు మండల వ్యవసాయ అధికారి బాలాజీ గంగాధర్ మంగళవారం అవగాహన కల్పించారు. తుపాను నేపథ్యంలో పత్తి, మిర్చి పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తతో చర్యలు తీసుకొని పంటను రక్షించుకోవాలని చెప్పారు. పంట పొలాల్లో నీరు నిలువ ఉన్నచోట నీటిని బయటకు వెళ్లడీసి యూరియాను తేమ పోయే విధంగా యూరియాను చల్లాలని తెలిపారు.

సహాయ కార్యక్రమాలకు సిద్ధంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)

పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పంట పూర్తిగా దెబ్బతిందని, ఎకరానికి నాలుగు క్వింటాళ్లకు మించి పత్తి దిగుబడి వచ్చే పరిస్థితి లేదని చెప్పారు. జిల్లాలో ప్రధానంగా పత్తి, మిర్చి సాగు చేస్తారని, వర్షాలకు ఈ పైర్లు దెబ్బతిన్న దృష్ట్యా రైతులను ఆదుకోవటానికి ప్రభుత్వం వెంటనే నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి రూ.10 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ పంట సాగు చేసుకోవటానికి విత్తనాలు సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని సత్వరం పూర్తి చేయాలని, వీలైనంత తొందరగా ఓపీ సేవలను ప్రారంభించాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, జి.రవిబాబు, ఏపూరి గోపాలరావు, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, నాయకులు డి.విమల, జి.చలమయ్య, జి.బాలకృష్ణ, పి.మహేష్, జి.మల్లేశ్వరి, సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

నిలిచిన విద్యుత్ సరఫరా

ప్రజాశక్తి - పొన్నూరు

తుపాను కారణంగా నిరంతర వర్షము ఈదురు గాలుల కారణంగా ఐటికంపాడు రోడ్డులో విద్యుత్ తీగలు తెగి పడటంతో పొన్నూరు పట్టణం, పరిసర ప్రాంత విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారంలో నిండిపోయింది. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకొని తెగిన తీగలు మరమ్మతులు చేపడుతున్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని బేతపూడి దాసుల కాలనీ ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య రోజులు గడుపుతున్నారు. కాలనీలోని సుమారు 20 ఇళ్లకు సరఫరా అయ్యే విద్యుత్ సర్వీస్ వైర్లు దాదాపు 50 నుంచి 60 మీటర్ల సుదీర్ఘ దూరంలో ఉండటమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణం. తుపాను కారణంగా వీచిన బలమైన గాలుల వలన పలు చెట్టు కొమ్మలు విరిగిపడి సర్వీసు వైర్లు తెగిపోయి విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.

నేడు జెడ్‌పి భేటీ

(మొదటి పేజీ తరువాయి)

టిడిపిలో చేరగా సార్వత్రిక ఎన్నికల తరువాత దఫాల వారీగా 12 మంది జెడ్‌పిటిసిలు వైసిపికి గుడ్‌బై చెప్పారు. టిడిపి తరుపున పనిచేస్తున్న జెడ్‌పి చైర్‌పర్సన్ హెని క్రిస్టినాపై వైసిపి సభ్యులు గుర్రుగా ఉన్నారు. జిల్లా పరిషత్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై క్రిస్టినాను లక్ష్యంగా చేసుకుని పలుమార్లు వైసిపి సభ్యులు ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో బుధవారం జరిగే సమావేశానికి హాజరు కావాలా వద్దా అని తర్జన భర్జన పడ్డ వైసిపి సభ్యులు అనూహ్యంగా సమావేశానికి హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక తీర్మానం ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను ప్రభుత్వం ఆధ్వర్యంలో కాకుండా పిపిపి పద్ధతిలో 33 ఏళ్లపాటు అద్దె ప్రాతిపదికన ప్రైవేటుసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించాలని టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా పరిషత్‌లో తీర్మానం ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు రొంపిచర్ల జెడ్‌పిటిసి పి.ఓబుల్‌రెడ్డి తెలిపారు. అయితే ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు చైర్‌పర్సన్ అంగీకరిస్తారా లేదా అన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది. తీర్మానాన్ని అంగీకరించ పోతే ఓటింగ్ కోరాలని లేదంటే తాము సమావేశం నుంచి బాయ్‌కాట్ చేస్తామని వైసిపి సభ్యులు చెబుతున్నారు.

జెడ్‌పిలో మొత్తం 54 స్థానాలకు 2020లో ఎన్నికలు జరగ్గా 53 స్థానాలు వైసిపి గెల్చుకుంది. టిడిపికి శావల్యాపురం జెడ్‌పిటిసి ఒక్కటే దక్కింది. చైర్‌పర్సన్ టిడిపిలో చేరిన తరువాత మొత్తం 54 జెడ్‌పిటిసిల్లో 12 మంది టిడిపిలోకి వెళ్లారు. అయినా వైసిపికి ఇంకా 42 మంది ఉన్నారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. అందువల్ల మెజార్టీ సభ్యుల ప్రతిపాదన ప్రకారం తీర్మానాన్ని ఆమోదించాల్సిందేనని వైసిపి సభ్యులు పట్టుపట్టనున్నారు.54 మంది జెడ్‌పిటిసిలతో పాటు ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిపి మొత్తం 81 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో వైసిపికి 42 మంది జెడ్‌పిటిసిలతో పాటు ఇంకా ఐదుగురు ఎమ్మెల్సీల మద్దతుంది. దీంతో తమ మెజార్టీని నిరూపించుకునేందుకు తీర్మానం ఆమోదించేలా పట్టిడి తేవాలని తద్వారా ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని వైసిపి యోచిస్తోంది. టిడిపి వైసిపి ఎత్తుగడను ఎలా ఎదుర్కొంటుందో వేచిచూడాల్సిందే. ఇదిలా ఉండగా సమావేశం సందర్భంగా పలు శాఖల్లో నెలకొన్న సమస్యలపై చర్చ జరగనుంది. ప్రధానంగా వ్యవసాయం, విద్య, వైద్యం, ఇతర సంక్షేమ శాఖలపై సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉంది. ఈమేరకు ఎజెండాను రూపొందించారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

133 మందికి దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఐటీ , ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబెర్ శంకర్ శెట్టి పిచ్చయ్య ఆర్థిక సహకారంతో ఎంటిఎంసీ పరిధిలోని ఇప్పటంలో తుపాను కారణంగా ప్రభుత్వ పాఠశాలలో పునరావస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న 50 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ శకుంతల, తాడేపల్లి తహశీల్దార్ డి.సీతారామయ్య, తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు పాల్గొని బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ శంకర్ శెట్టి పిచ్చయ్య, ఇప్పటం గ్రామ టీడీపీ అధ్యక్షులు జముడుగాని రత్తయ్య, ఉపాధ్యక్షులు గాజుల నగేష్, కాటూరు నాగేశ్వరరావు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు జి.రాంబాబు, బి. వెంకటనారాయణ, శంకర్ శెట్టి మల్లికార్జునరావు, నరసయ్య, సాంబయ్య, శ్రీనివాసరావు, జనసేన పార్టీ టి. శ్రీధర్ పాల్గొన్నారు.

వడ్డేశ్వరం టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు ఆర్థిక సహకారంతో ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం కమ్యూనిటీ హాల్లో పునరావస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న 83 మందికి దుప్పట్లు, కండువాలు, పాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ శకుంతల,తాడేపల్లి తహశీల్దార్ డి.సీతారామయ్య, తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు పాల్గొని బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అధికారులు మాట్లాడుతూ ముంధా తుఫాన్ కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు కాలువ గట్ల వెంబడి, ఇతర ప్రాంతాలలో గుడారాలు వేసుకుని ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం మంచినీరు సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు మాట్లాడుతూ పేదలకు టిడిపి పార్టీ అండగా ఉంటుందన్నారు. పునరా వాస కేంద్రం వద్ద అల్పాహారాన్ని అందించి భరోసా ఇచ్చా మన్నారు. రాత్రివేళల్లో విద్యుత్ అంత రాయం కలగకుండా జనరేటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీడీపీ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు, గ్రామ టీడీపీ అధ్యక్షులు ఈపూరి బాబు, గ్రామ రెవెన్యూ అధికారి సుభాషిని భాయ్, కామినేని సాంబ శివరావు, షేక్ ఇమామ్‌సా, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు సత్తెనపల్లి రాజా, పుట్ట దామోదర్ రావు, జనసేన నాయకులు వి. సాయి, జె.దాసు, మంచిమి కోటేశ్వరమ్మ, ఎర్రంశెట్టి వెంకటేశ్వరమ్మ, సత్తెనపల్లి దుర్గమ్మ, అత్తిలి శ్రీలక్ష్మి, పుష్పావతి, కాట్రగడ్డ రజని, ఎర్ర బోతు శివ, వడ్డేశ్వరం ప్రసాద్, పిల్లి బాబు రావు, వడ్డేశ్వరం తంబి బాబు, నూతక్కి అఖిల పాల్గొన్నారు.

లారీ కిందపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని సాగర్ రింగ్ రోడ్డు నుండి కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ వైపు లారీ మలుపు తిరిగి వెళుతుండగా ఓవ్యక్తి వెనుక టైర్ కింద పడి మృతి చెందాడు. పట్టణంలోని రూప్‌లైన్ కాలనీలో నివాసముండే ఒంటి పోగు సాగరబాబు (40) సాయంత్రం సమయంలో రింగ్‌రోడ్డు సమీపంలో లారీ వెనుకటైర్ కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మాచర్ల ప్రభుత్వాసుత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. ప్రస్తుతానికి భార్యభర్తలు విడివిడిగా ఉంటున్నారు.

అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

ప్రజాశక్తి - పొన్నూరు

మొంథా తుపాన్ ప్రభావంతో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఎమ్మార్వోలు ఎండివోలు ఇరిగేషన్, డ్రైనేజ్, విద్యుత్, అగ్రికల్చర్ అధికారులను కాన్ఫరెన్స్ ద్వారా అప్రమత్తం చేశారు. సాధ్యమైనంతవరకు పంట నష్టం, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలను అప్ర మత్తం చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని పంచా యతీ కార్యాలయంలో, మండల హెడ్‌క్వార్టర్స్ తహశీల్దార్ కార్యాల యాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటలు పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. శివారు గ్రామాలలోని ముంపు ప్రాంత ప్రజలకు తగిన భోజన వసతి ఏర్పాట్లు ఏర్పాటు చేసి వారికి కావలసిన వైద్య సదుపాయాలు అందించాలని ఆదేశించారు. తుపాను ప్రభావం గుంటూరు జిల్లాలో ఉన్నందున సముద్ర తీరానికి దగ్గరగా ఉన్న పొన్నూరు మండలంలోని అధికారులు అప్రమత్తంగా ఉండాల న్నారు. కాల్వలకు గండ్లు పడే ప్రదేశాలను ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తూ నీరు పొలాల్లోకి రాకుండా పటిష్టమైన చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యుత్ అధికారులను ప్రత్యేకంగా ఆదేశించారు.

పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదే శాల మేరకు టిడిపి నాయకులు నిడుబ్రోలు జిల్లాపరిషత్ హైస్కూల్ పునరావాస కేంద్రాల్లోని పరిశీలించారు. ఉద యం పండ్లు పంచి పెట్టి అక్కడ వసతులపై అడిగి తెలుసు కున్నారు. పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుతో నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్ మాట్లా డారు. 4,5,6వ వార్డుల్లోని సచివాలయాలను సందర్శించారు. ఫిరోజ్ ఖాన్ సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ సచివాలయం పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు, శిధిలావస్థ గృహాలలో ఉన్న ప్రజలను, బాలింతలు, గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే మున్సిపల్ షాదిఖానా, మున్సిపల్ మటన్ మార్కెట్ బిల్డింగ్ అందు బాటులో ఉన్నాయని, సహాయ చర్యలకు తామంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

పండ్లు పంచుతున్న టిడిపి నాయకులు

పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు : పిడుగురాళ్ళ
ఓ.యస్.నెం. 226/2021

బిట్వీన్ :
ఏలూరి ఆనందకుమార్ ... ప్లెయింటిఫ్
మరియు
ఆరేటి సర్వేశ్వరరావు .... రెస్పాండెంట్

మా క్లయింట్ పైన నెంబర్ ఓ.యస్.నెం. 226/2021లో మీరు రెస్పాండెంట్ అయినందున మా క్లయింట్ కోర్టు ద్వారా మీకు అనేక మందులు నోటీసులు పంపించియున్నారు. కాని మీరు కావాలనే కోర్టు నుండి వచ్చిన నోటీసులను తీసుకోవటం లేదు. కనుక కోర్టువారు ప్రత్యామ్నాయ సర్వీసు క్రింద పేపరు పబ్లికేషన్‌కి ఇవ్వమని మీరు నోటీసు తీసుకొని వెంటనే మీరు కాని మీ తరఫు లాయరు కాని అటెండు అయి ది. 30-10-2025 మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనియెడల మీ పరోక్షమున వాయిదారోజు తీర్మానించగలరు. శ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టువారు

తేది : 26-10-2025
పిడుగురాళ్ళ.

ఇట్లు
ప్లెయింటిఫ్ అడ్వకేట్,
పి.మాణిక్యం,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : **81069 29035**

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S. no. 79/2024

బిట్వీన్ :
దేవరశెట్టి సుబ్బారావు ....వాది
మరియు
దూదేకుల నాసర్‌వలి ...ప్రతివాది

నోటీసు

దూదేకుల నాసర్‌వలి తండ్రి : కిచ్చయ్య,
పెదనెమలిపురి గ్రామం, మసీదు వద్ద, రాజుపాలెం మండలం, పల్నాడుజిల్లా.

వాది మీపై దావా పరిహారములను కోరుతూ మీపై దావా దాఖలు చేసి వున్నాడు. సదరు వాయిదా ది. 2-12-2025న కలదు. సదరు వాయిదాకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్)
వాయిదా : 2-12-2025

డి.చెన్నయ్య,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : **9440214833**

పేరు మార్పు / సవరణ

నేను సాక్రే తెజస్వని, D/o సాక్రే సత్యనారాయణ, W/o తూము వెంకట బాలకృష్ణా రెడ్డి, నివాసం D.No. తూము వారి బృందావనం, నందమురి కాలని 3వ లైన్, స్విమ్స్ కాలేజి దగ్గర, గుంటూరు.

ప్రస్తుతం నా యొక్క ఆధార్ కార్డులో నా పేరు సాక్రే తెజస్వని, అని తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు పేరు సవరణ చేయగా **సాక్రే తెజస్వని, W/o తూము వెంకట బాలకృష్ణారెడ్డి (Sakre Tejeswini W/o Thumu Venkata Balakrishna Reddy)** గా పాన్‌కార్డు, మరియు పాస్‌పోర్టు ప్రకారం మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా పేరు **సాక్రే తెజస్వని** (Sakre Tejeswini) గా పిలవబడును. ఆధార్ లో మార్పు కొరకు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:
1. మెస్సర్స్ శ్రీ వరలక్ష్మి కాటన్ ట్రేడర్స్, డి.నెం. 2-12-102, స్తంభాలగరువు, రాజ్య లక్ష్మి నగర్, గుంటూరు, ఏపి-522006. **1(ఏ) శ్రీ ఉప్పు సత్యనారాయణ (ప్రొప్రయిటర్),** కేరాఫ్: మెస్సర్స్ శ్రీ సాయి ఎంటర్‌ప్రైజెస్ (టి.ఎం.సి), డి.నెం. 8-229, ఏటుకూరు బైపాస్, ఎన్.హెచ్- 5, గుంటూరు, ఏపి-522017. **సహ-ఋణగ్రహీత/హామీదారు: 2(ఏ) శ్రీ సవరం వెంకట సత్యనారాయణ ప్రసాద్,** తండ్రి: మస్తాన్ రావు, డి.నెం. 7-18-39, 7/4, శ్రీనగర్, గుంటూరు, ఏపి-522002. **2(బి) శ్రీ ఉప్పు మహేష్,** తండ్రి: శంకరరావు, ఫ్లాట్ నెం. 14, రామమూర్తి అపార్ట్‌మెంట్స్, 7వ లేన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ శ్రీ వరలక్ష్మి కాటన్ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 01-06-2019** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 17-09-2019**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

1. గుంటూరు, గోరంట్ల, XXX సోప్ కంపెనీ ఎంప్లాయిస్ క్వార్టర్స్ దగ్గర, పక్కన డి.నెం.131-1-466, గోరంట్ల డి.నెం.381, ప్లాట్ నెం.1లో 1263 చ.గ.ల వాణిజ్య భూమి మరియు భవనం శ్రీ సవరం వెంకట సత్యనారాయణ ప్రసాద్, తండ్రి: మస్తాన్ రావు గారి పేరున కలదు. హద్దులు: (రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం.9281/2006, తేది: 05-07-2006) డాక్యుమెంట్ మరియు ప్రస్తుత ప్రకారం **తూర్పు:** రావెల మట్టయ్య గారి ఆస్తి, **పడమర:** తాడి పెద్ద అడయ్య & ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** ప్లాట్ నెం.2, ప్లాట్ నెం.12 & 20 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** యు.వెంకట సుబ్బారావు గారి ఆస్తి.

తేది: 29-09-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
కొరిటెపాడు బ్రాంచి (03141),
హరి హర మహల్ ఎదురుగా, కొరిటెపాడు, గుంటూరు-522007,
ఫోన్:0863-2251683, 9324988341
EMail:ubin0803146@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **కొరిటెపాడు బ్రాంచి (03141)** కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.14-11-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేదీ: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం : 14-11-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు
(10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు), హామీదారు(లు): 1. మెస్సర్స్ జి.ఎస్. ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ కన్నా సత్యనారాయణ, డి.నెం: 479, అమరావతి రోడ్డు, హోసన్నా మందిరం దగ్గర, గోరంట్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522034. **2. మెస్సర్స్ జి.ఎస్. ట్రేడర్స్,** ప్రాతినిధ్యం వహిస్తున్న భాగస్వామి: శ్రీ పులికొండ బ్రహ్మానంద గుప్తా, డి.నెం: 479, అమరావతి రోడ్డు, హోసన్నా మందిరం దగ్గర, గోరంట్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522034. **3) శ్రీ పులికొండ బ్రహ్మానంద గుప్తా,** తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం: 4-5-32/54-3, 1/4 విద్యా నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **4) శ్రీ కన్నా సత్యనారాయణ,** తండ్రి: వెంకటరత్న రావు, డి.నెం: 5-93-19/ఎ, హారిక నెస్లే, 4వ అంతస్తు, ఫ్లాట్ నెం.502, 6/13, బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. **5) శ్రీమతి కన్నా ఫణి పద్మజ,** భర్త: కన్నా సత్యనారాయణ, డి.నెం. 5-93-19/ఎ, హారిక నెస్లే, 4వ అంతస్తు, ఫ్లాట్ నెం. 502, 6/13, బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.

బకాయి మొత్తం: ది. 30.09.2025 నాటికి రూ.71,69,261.41 (అక్షరాలా డెబ్బై ఒక్క లక్షల అరవై తొమ్మిది వేల రెండు వందల అరవై ఒక్క రూపాయల నలభై ఒక్క పైసలు మాత్రమే) మరియు మరింత వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బ్రాడీపేట, టి.ఎస్.నెం. 67 & 68, వార్డు నెం. 2, బ్లాక్ నెం. 2, 6/13వ లైన్, డోర్ నెం. 5-93-19/ఎ లలో ఉన్న "హారిక నెస్ట్‌లే" అపార్ట్‌మెంట్ నాల్గవ అంతస్తులో గల నివాస 3 బి.హెచ్.కె ఫ్లాట్ 536 చదరపు గజాల స్థలంలో గల 53 చదరపు గజాల అవిభక్త మరియు అనిశ్చితపు వాటాతో మరియు 1925 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాతో సహా) గల ఫ్లాట్ నెం. 502. (డాక్యుమెంట్ ప్రకారం) స్థలం యొక్క హద్దులు: **ఉత్తరం:** పి.సి. మోసెస్ యొక్క ఆస్తి, **దక్షిణం:** జి. జయచంద్ర బాబు గారి ఆస్తి, **తూర్పు:** మిషన్ యొక్క కాంపౌండ్ గోడ, **పడమర:** మున్సిపల్ రోడ్డు. **ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, **తూర్పు:** కామన్ కారిడార్ & ఉమ్మడి మెట్లు, **పడమర:** ఖాళీ స్థలం.

రిజర్వు ధర (రూ.) : రూ. 75,01,000/-, ధరావత్తు ధర : రిజర్వు ధర పై 10%, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 75,000/-

విక్రయం గురించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **www.unionbankofindia.co.in / https://baanknet.com** లో అందించిన లింక్‌ను సందర్శించండి.

తేది: 28.10.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: గుంటూరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

IN THE COURT OF THE SPL.JUDICIAL MAGISTRATE OF 1ST CLASS FOR EXCISE. GUNTUR
EP.NO.59/2019 IN DISPUTE NO.45/2013

Between:
M/s.Margadarsi Chit Fund (p) ltd., Narasaraopet. Rep.By its Branch Manager ... Decree Holder
and
Mr.S.Srinivasa Rao and Others ... Jdrs

To,
JDR NO.3: Mr.Thota Siva Prasad, S/o. T.Venkata Rao, Prop. M/s. Gayatri Smart Zone, 13/2, Arundelpet, Guntur. R/o. F.No.303, Annapurna Home, 3rd line, Annapurnanagar, Guntur.
JDR NO.5: Mr.Vissamsetty Srinivas Kumar, S/o.V.Punna Rao, Prop.M/s.Sai Bhavani Polymers, D.No.23-7-10/a, Isuka vagu Street, Guntur. R/o.D.No.7-11-161, 4th line, Kakumanuvari Thota, Guntur.

పై నెంబరు గల ఇ.పి.లో మీరు JDRs 3 & 5 అయివున్నారు. మీకు ఎన్నిసార్లు నోటీసులు (U/o 21 Rule 22) పంపినను మీకు నోటీసులు ముట్టని కారణంచేత శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 7-11-2025 మీ హాజరు నిమిత్తం పై నెంబరు ఇ.పి.లో వాయిదా అయివున్నది. కావున మీరుగానీ, లేదా మీ లాయరుగారి ద్వారా గానీ పై కోర్టు ఎదుట హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 7-11-2025

K.SEETHARAMAIAH,
K.SRINIVAS
D.S.K. KUMARI
ADVOCATES FOR DHR

IN THE COURT OF THE 1ST ADDL. CIVIL JUDGE (JUNIOR. DIVISION) :: TENALI
O.S. NO. 936/2022

Between:
Thodeti Suseelamma @ Nancharamma ... Plaintiff
Vs.
Tenali Prasadamma & 30 others .... Defendants

To:
D8: Kuchipudi Nageswara Rao, S/o. Kuchipudi Samsonu, C/o. Tenali Prasadam, Near Telugu Baptist Church, Immanuel Ministries Road, Nandivelugu (V), Tenali (M), Guntur District.
D9: Tenali Bhagyam, W/o. Jaya Paul, R/o. Baptist Church Bazar, Pedapudi (V), Amarthaluru (M), Bapatla District.
D10: Nalakurthi Mariyamma, W/o. Pamulu, R/o.Door No. 24/B, Angalakuduru (V), Tenali (M), Guntur District.
D11: Vemuri Vijayamma, W/o. Vemuri Abraham, R/o. Donepudi (V), Kolluru (M), Bapatla District.
D22: Yedla Chandraleela, W/o. Prabhakar (Late), R/o. 1st Line, Ankamma Nagar, Nagarampalem, Guntur, Guntur District.
D23: Yedla Tarun, S/o. Prabhakar (Late), R/o. 1st Line, Ankamma Nagar, Nagarampalem, Guntur, Guntur District.
D24: Yedla Manisha, D/o. Prabhakar (Late), R/o. 1* Line, Ankamma Nagar, Nagarampalem, Guntur, Guntur District.
D25: Yedla Muralidhar, S/o. Prabhakar (Late), R/o. 2nd Line, Ankamma Nagar, Nagarampalem, Guntur, Guntur District.
D26: Vejendla Prabhavathi, W/o. Sudhakara Rao, R/o. Gudivada (V), Tenali (M), Guntur District.
D30: Davuluri Ranjith Rajiv, S/o. Subba Rao, R/o. Door No. 77-10-115, Prajasakthi Nagar, Payakapuram, Nunna, Vijayawada, NTR District.

పై నెంబరు దావాలో పై తెల్పిన ప్రతివాదులు అయిన నెం. 8 నుండి 11, 22 నుండి 26 మరియు 30 వారలకు శ్రీకోర్టువారి ద్వారా పంపిన దావా సమన్లు మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు సబ్ స్టిట్యూట్ ఉత్తర్వుల ప్రకారము ది. 17-11-2025వ తేదీ ఉదయం గం.10-30 నిమిషములకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడును.

దిండు శ్రీనివాస్, B. Com, B.L
Tenali, **వాది తరుపున న్యాయవాది, తెనాలి**
Dt. 29.10.2025. సెల్ నెం:**9849229704.**

పైర్లపై మొంథా ప్రతాపం

ప్రజాశక్తి - వినుకొండ

మొంథా తుపాను కారణంగా వల్ల పైర్లు నీట మునిగాయి. మూడ్రోజులుగా ఎడతెరిపికుండ కురుస్తున్న వర్షాలు, మంగళవారం వీచిన ఈదురు గాలులకు తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆందోళన చెందుతున్నారు. వినుకొండ నియోజకవర్గంలో వరి, మిరప, మొక్కజొన్న, పొగాకు, కంది మెట్ట పైర్లు వేసిన రైతులు గత రెండు నెలలుగా రూ.లక్షల పెట్టుబడులు పెట్టారు. వినుకొండ, బొల్లాపల్లి, నూజెండ్ల మండలాల్లో అధికంగా మిరప, పొగాకు, వరి పంట సాగు చేశారు. వినుకొండ మండలం చీకటిగలపాలెం అడ్డరోడ్డు వద్ద గుండ్లకమ్మ నదీపరివాహక ప్రాంతంలో రైతుల ప్రత్యేక ముందస్తుగానే వరి సాగు చేస్తారు. ఈ ఏడాది కూడా 80 రోజులు ముందే నుంచే వరి సాగు చేశారు. ప్రస్తుతం పంట కంకి దశలో ఉంది. సోమవారం నుండి కురుస్తున్న వర్షానికి నీరు నిలవడంతో పాటు, మంగళవారం వీచిన గాలులకు వరి నేల వాలి తడిసిపోయింది. నియోజకవర్గంలో రెండు నెలలుగా సాగు చేస్తున్న వరి పంట ప్రస్తుతం పాలు పోసుకుంటూ గింజ మొదలు దశలో ఉంది. వర్షానికి వరిలో ఆకు చుట్టు పురుగు ఆశించి దిగుబడి తగ్గి తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వెల్లటూరు, పేర్లపాడు, కొత్తపాలెం, నాగులవరం, కొప్పుకొండ తదితర గ్రామాల్లో ప్రస్తుతం పూత దశకు వచ్చింది.

ఎకరానికి సుమారు రూ.50 వేల వరకు పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తున్న రైతుల్లో తుపాను నిరాశను మిగిల్చింది. మిరప పొలాల్లో వర్షం నీరు నిలవడంతో వేరు కాండం ఎండు తెగులు ఆశించి మొక్కలు బలహీనపడి దిగుబడి తగ్గి తీవ్రంగా నష్టపోతామని రైతులు చెబుతున్నారు. గతేడాది మిరప, పొగాకుకు మద్దతు ధర లేక రైతులు నష్టపోవటంతో ఈ ఏడాది అధికంగా మొక్కజొన్న సాగు చేశారు. ముందుగా వేసిన మొక్కజొన్న కోత దశలో ఉంది. ఇపుడు వర్షం కారణంగా మొక్కజొన్న కంకిపైన సుంకు రాలి తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులంటున్నారు. పొగాకు పంట సాగును నూజెండ్ల మండల రైతులు అధిక శాతం సాగు చేశారు. కోత దశకు చేరుతున్న క్రమంలో కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి పొగాకు పొలాల్లో వర్షం నీరు నిలిచి తీవ్ర నష్టాన్ని కలిగించింది. వర్షం ప్రభావంతో ఆకు పసుపు రంగుగా మారి నాణ్యత తగ్గి రైతులు తీవ్రంగా నష్టాల ఊబిలోకి నెట్టివేసిందని రైతులు లబోదిబోమంటున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మొంథా తుపాను ప్రభావంతో పల్నాడు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం నమోదైంది. మంగళవారం మధ్యాహ్నం నుండి ఈదురుగాలులు వీస్తున్నాయి. పత్తి పొలాల్లో వర్షపు నీరు చేరి మొక్కలు ఉరకెత్తుతున్నాయి. మిర్చిలో వేరుకుల్లుడు వస్తుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే మిర్చికి బొబ్బర తెగులు సోకిందని దీనివల్ల పెట్టుబడి పెరుగుతుందని రైతులు వాపోతున్నారు. మరోవైపు వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయి. పలు రహదారులపై గుంతలేర్పడి ప్రమాద భరితంగా మారాయి. జగనన్న కాలనీలో మట్టి రోడ్లు బురదమయంగా మారాయి. ఎద్దు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.

ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ పరిశీలన

ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశించారు. కల్వర్టుల పూడికతీత పనులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్, తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయనవెంట మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌బాబు ఉన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

మొంథా తుపాను ప్రభావంతో వర్షం, ఈదురు గాలుల తాకిడితో వరి పైరు నేల వాలింది. మండలంలోని కొచ్చర్ల, శ్రీనగర్ గ్రామాల రైతులు కెఎన్ఎమ్ వరి రకాన్ని సాగు చేశారు. ప్రస్తుతం వరి పైరు ఏపుగా పెరిగి గింజ తయారయ్యే క్రమంలో తుపాను నిండా ముంచింది. కొద్ది రోజుల్లో చేతికందే పంట నేలపై వాలటంతో కొచ్చర్ల గ్రామానికి చెందిన రైతు శీలం శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాధికార్లు పొలాలను సందర్శించి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు.

ప్రజాశక్తి - రెంటచింతల

పొంగుతున్న వాగులు, వంకలు దాటడానికి పాదచారులు, వాహనచోదకులు ప్రయత్నించొద్దని ఆర్ అండ్ బి ఎఈ యాసఫ్ కోరారు. మండలంలోని గోలి గ్రామ సమీపంలోని వాగును పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ఏడుమంగళం, గోలి వాగు, పిల్లి వాగుల వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో, నీళ్ళు పోకుండా కాలాలకు చెట్లు అడ్డుపడిన సమయంలో ఆ సమాచారాన్ని తమ దృష్టికి తేవాలని కోరారు. రెవెన్యూ, పోలీసు సిబ్బందితో సమన్వయం చేసుకుంటున్నామని, వాగుల వద్ద ఎటువంటి ఇబ్బందులు ఏర్పడినా కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్ 9492469512కు సంప్రదించాలని కోరారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని బుచ్చయ్యపాలెం, తాళ్లూరు, ఖమ్మంపాడు, పాటిబండ్ల, పెదకూరపాడు గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి సుభాని, తహశీల్దార్ ధనలక్ష్మి, ఎంపిడివో సాయిలీల, ఈవోపిఆర్‌డి శరత్ తదితర అధికారుల బృందం పర్యటించింది. ప్రజలతో మాట్లాడి

సూచనలిచ్చారు. పాలు నిత్యవసర వస్తువులు అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయాలని చెప్పారు. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ రవి అన్నారు. తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఆయన సిబ్బందితో మాట్లాడారు. ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు వారికి కేటాయించిన హెడ్ క్వార్టర్‌లో ఉండాలన్నారు. వ్యాక్సిన్, మందులు అందుబాటులో ఎంతవరకు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.

ప్రజాశక్తి - అమరావతి

మండలంలోని పెద్దమద్దూరు గ్రామ పరిధిలో లోతట్టు ప్రాంతంలోని ఎస్టీ కాలనీకి చెందిన కుటుంబాలను గ్రామంలోని ఎంపిపి పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి అధికారులు తరలించారు. వారికి భోజనం వసతి ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ డానియేలు తెలిపారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలో భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గ్రామాల్లో డ్రెయినేజీలు పొంగి ప్రవహిస్తున్నాయి. పసుపు, మిరప, పత్తి పొలాల్లో నీరు నిలవడంతో బయటకు వెళ్లబెట్టేందుకు రైతులు నానాతంటాలు పడుతున్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామ సమీపంలోని కేంద్రీయ విద్యాలయం వెనుక వాగు పక్కన నివసిస్తున్న 8 కుటుంబాలకు చెందిన 25 మందిని తహశీల్దార్, రెవిన్యూ సిబ్బంది పునరావాస కేంద్రానికి తరలించారు. ఇతర జిల్లాలకు చెందిన వలస కూలీలైన ఎండుగుంపాలెం గ్రామ సమీపంలో సువాబులు తోటలు నరికే సుమారు 40 మందిని, సాగర్ కాల్వకట్టపై గుడారాలు వేసుకొని నివసించే వారిని ఎండుగుంపాలెం జెడ్‌పి పాఠశాలలో పునరావాస కేంద్రానికి తరలించారు.

వరద సహాయక చర్యలకు మేము సిద్ధం

మా కార్యాలయాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తాం

పల్నాడు కలెక్టర్‌కు తెలిపిన సిపిఎం జిల్లా కార్యదర్శి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మొంథా తుపాను దృష్ట్యా వరద ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన సహాయక చర్యల్లో తామూ భాగస్వామ్యం అవుతామని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లకు సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ తెలిపారు. నిరాశ్రయులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తే వారికి భోజన సదుపాయం, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేసేందుకు తమవంతు సహాయక చర్యలు చేపడతామని, అవసరమైతే సిపిఎం కార్యాలయాల్లో పునరావాసా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. కరోన కాలంలో ఐసోలేషన్ సెంటర్ల ఏర్పాటుతోపాటు వైద్యం, ఆహారం వంటి సహాయ చర్యలు చేపట్టామని, ఇటీవల విజయవాడ బుడమేరు ముంపు ప్రాంతాల్లోనూ సిపిఎం శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొని బాధితులకు ఆహారం, పాలు, బిస్కెట్లు వంటి ఆహార పదార్థాలు పంపిణీ చేశామని చెప్పారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సిపిఎం వినతిని తుపాను మానటరింగ్ కమిటీకి పంపారు. ప్రకృతి విపత్తుల సమయంలో సామాజిక బాధ్యతగా సహాయ చర్యలకు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో తుపాను ప్రభావం మోస్తరుగానే ఉందని, పునరావాస కేంద్రాలు ఏర్పాటు అవసరం రాలేదని కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి మురళి వివరించారు.

నమ్మండి.. ఇది తారు రోడ్డేనండి..

ప్రజాశక్తి-అమరావతి

అమరావతిలోని సత్తెనపల్లి కూడలిలో రహదారి ఇసుక లారీల ధాటికి గోతులు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోతులు కారణంగా తరచూ ప్రమాదాల జరుగుతండడాన్ని అధికారుల దృష్టికి సిపిఎం నాయకులు తీసుకెళ్లగా నల్లమట్టితో పూడ్చించారు. అయితే తాజా వానలతో రహదారి మొత్తం బురద మయమైంది. వాహనాలు జారి పడిపోతున్నాయి. కార్తీక మాసం సందర్భంగా నిత్యం వందలాదిగా వాహనాలు ఇటుగా వస్తున్నాయి. వారంతా ఎక్కడ తాము ప్రమాదాలకు గురవుతామోనని భయపడుతున్నారు. దీనిపై అధికారులు సత్వరం స్పందించాలని కోరుతున్నారు.

ఆటో స్టాండ్ కోసం ఎమ్మెల్యేకు డ్రైవర్ల వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆటో స్టాండ్ లేక ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబును మంగళవారం కలిసి సమస్యను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే... మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించి త్వరలోనే ఆటో స్టాండ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వార్డెన్లు 24 గంటలు హాస్టళ్లలో ఉండాల్సిందే

బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశం

మాదల హాస్టల్లో పరిశీలన విద్యార్థులతో కలిసి భోజనం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

వార్డెన్లు హాస్టళ్లలో 24గంటలు ఉండాల్సిందేనని బీసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. మండలంలోని మాదల గ్రామంలోని మహాత్మ జ్యోతి బాపూలే బీసీ గురుకుల బాలికల పాఠశాలను నర్సారావుపేట లావు శ్రీకృష్ణదేవరాయలు, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో కలిసి మంత్రి మంగళవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. వార్డెన్లు హాస్టళ్లలోనే ఉండాలని, విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థుల్లో అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్యం అందజేయాలన్నారు.

మొంథా తుపాను బాధితులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు

ప్రజాశక్తి తెనాలి : మొంథా తుపాను ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఉధృతం అయ్యాయి. మంగళవారం వర్షం, గాలి తీవ్రత పెరిగింది. వాతావరణ శాఖ తుఫాను తీవ్రతను ముందుగా హెచ్చరించడంతో అధికారులు అన్ని విధాల జాగ్రత్త చర్యలు చేపట్టారు. పురపాలక సంఘ పరిధిలో బాధితుల కోసం 9 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ జె రామ అప్పల నాయుడు తెలిపారు. రామలింగేశ్వరపేట శ్రీ చైతన్య కళాశాల, మారీసు పేట ఎన్వీఆర్ఎం హైస్కూల్, ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్, కొత్తమాసు తులసీ దాస్ కమ్యూనిటీ హాల్, బోస్ రోడ్డు లోని నూకల రామ కోటేశ్వ రరావు కళ్యాణ మండపం, పాత సత్యనారాయణ టాకీస్, సుల్తానాబాద్ రత్న ఫార్చ్యూన్ కళ్యాణ మండపం, ఎన్టీఆర్ కళ్యాణ మండపం పునరావాస కేంద్రాలుగా ఉన్నట్లు చెప్పారు. పునరావాస కేంద్రాలకు బాధితులను తరలించేందుకు ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటు చేశారు. 9 పునరావాస కేంద్రాలకు సంబంధించి సిబ్బందిని కేటాయించారు. ఇప్పటికే అయితా నగర్ కొత్త మాసు తులసీ దాస్ కమ్యూనిటీ హాలులో 55 మందిని చేర్చి, సహాయక చర్యలు చేపట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ జె రామ అప్పలనాయుడు పునరావాస

ఐతానగర్ పునరావాస కేంద్రంలో బాధితులకు భోజనాన్ని వడ్డిస్తున్న కమిషనర్, చైర్ పర్సన్

కేంద్రంలో బాధితులతో మాట్లాడారు. అధైర్య పడాల్సిన పనిలేదని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని భరోసా కల్పించారు. అదేవిధంగా పట్టణంలో పలు ప్రాంతాలలో రోడ్ల వెంట ప్రమాదభరితంగా ఉన్న చెట్లను జెసిబి సాయంతో తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ పి శ్రీకాంత్, అసిస్టెంట్ సిటీ ప్లానర్స్ శ్రీమన్నారాయణ, వాణి, డిప్యూటీ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ పాల్గొన్నారు. మండల పరిధిలో కొలకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. గ్రామ శివారు కొమ్మమూరు కెనాల్ కట్టపై నివసించే వారిని పునరావాస కేంద్రానికి తరలించారు. ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు ఉంటే వెంటనే అధికారులను సంప్రదించాలని,

మాస్క్ ధరించి రైతు బజారులను పరిశీలిస్తున్న తహశీల్దార్ గోపాలకృష్ణ

ఆయా గ్రామాలలో సిబ్బందిని కేటాయించినట్లు చెప్పారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : పట్టణంలో పలు రైతు బజారుల్లో తెనాలి ఎమ్మార్వో కెవి గోపాలకృష్ణ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక చెంచుపేట, చిట్టి ఆంజనేయస్వామి వద్ద ఉన్న రైతు బజారుల్లో సాధారణ పౌరుడిలా మాస్క్ ధరించి కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేశారు. ప్రభుత్వ ధరలుకన్నా అధికంగా విక్రయిస్తున్నారన్న సమాచారంతో స్వయంగా రైతు బజారుల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. కుళ్ళిన, నాణ్యత లోపించిన కూరగాయలు విక్రయిస్తున్న పలువురిని హెచ్చరించారు. అపోహలను నమ్మవద్దని ప్రజలకు తెలిపారు.

అనుమతి వస్తే నిర్మాణాలు..

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో అధ్వానంగా వసతి గృహాలు సంబంధించిన వార్తకు జిల్లా బీసీ సంక్షేమ సాధికారిత అధికారి కే మయూరి స్పందించారు. సోమవారం గుంటూరు జిల్లా పేజీలో వార్త ప్రచురితమైంది. బీసీ వసతి గృహాలకు సంబంధించిన ఖాళీ స్థలము మంగళగిరిలో ఉందని, నూతనంగా నిర్మాణాలకు ప్రతిపాదనలు ప్రభుత్వ అనుమతికి పంపించామని ప్రభుత్వము నుండి పరిపాలన అనుమతులు లభించిన వెంటనే ఎక్కువ మంది విద్యార్థులకు వసతి కల్పించేటట్లు నిర్మాణం చేపట్టబడునని తెలిపారు. వసతి గృహాల్లో పరిశుభ్రత బాగానే ఉందని తెలిపారు. మెస్ చార్జీలు పెంచే ప్రతిపాదన ప్రభుత్వ పరి శీలనలో ఉందని అన్నారు. నాలుగో తరగతి ఉద్యోగుల ఖాళీలను త్వరలో నియామకాలు చేపడతామని చెప్పారు.

కొండవీటి వాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - తాడికొండ : తుపాను ప్రభావాన్ని నివారించడానికి తీసుకున్న ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా, గుంటూరు జిల్లా కలెక్టర్ మంగళ వారం తాడికొండ మండలం లాం గ్రామంలోని కొండవీటి వాగును పరిశీలించారు. మరియు వాగు నుండి రోడ్డుపైకి వరద నీరు ప్రవహించకుండా నిరోధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అది. కారులను ఆదేశించారు. వాగులో భారీగా ఇన్‌ఫ్లో లేదా ఓవర్‌ఫ్లో సంభవించినప్పుడు వాహనదారుల భద్రతను నిర్ధారించడం మరియు ప్రజలకు అసౌకర్యం లేదా నష్టాన్ని నివారించడంపై ప్రయాణికులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మెహెర్ కుమార్, ఎండిఓ సమతావాణి, వీఆర్వోలు పాల్గొన్నారు.

రాజధానిలో కార్మికుల నివాసాలను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని అమరావతి పరిధి లోని తుళ్లూరులో వలస కార్మికుల నివాసాలను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పరిశీలించారు. తుపాన్ నేపథ్యంలో కలెక్టర్ తుళ్లూరులో ఆర్‌విఆర్ నిర్మాణ సంస్థకు చెందిన కార్మికుల గృహ సముదాయాలను పరిశీలించారు. నిర్మాణ సంస్థ ప్రతి నిధులతో మాట్లాడారు. కార్మికుల సంరక్షణకు నిర్మాణ సంస్థలు ప్రాధాన్యం ఇవ్వాలని, నిబంధనలు తప్పకుండా పాటించాలని ఆదేశించారు. స్థానిక కెవిఆర్ జెడ్పి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయన్ పరిశీలించి వైద్య సదుపాయాల కల్పనపై సిబ్బందికి సూచనలు చేశారు. వెంకటపాలెం, తాళ్లాయపాలెం లోని పునరావాస కేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పరిశీలించారు. దుప్పట్లు,చాపలు అందజేశారు.

195 మందికి 6 పునరావాస కేంద్రాల్లో వసతి

మండలంలోని ఆరు గ్రామాల్లోని 63 కుటుంబాలకు చెందిన 180 మందిని పునరావాస కేంద్రాలకు తర లించారు. తుళ్లూరులోని కెవిఆర్ జెడ్పి స్కూల్‌లో 10 మంది, రాయపూడిలో ఎంపిపి పాఠశాలలో 20, ఐనవోలు పంచాయతీ కార్యాలయంలో 8, వెంకటపాలెం లోని ఎంపిపి స్కూల్‌లో 102, తాళ్లాయపాలెం లోని పాఠశాలలో 40 మంది ఆశ్రయం పొందుతున్నారు.

పునరావాస కేంద్రాలలో సిపిఎం పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు

తుపాను నేపథ్యంలో నగరంలోని వివిధ పునరావాస కేంద్రాలను సిపిఎం నాయకులు మంగళవారం సందర్శించి, ప్రజలను పరామర్శించారు. 47, 48 వార్డులలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు, నగర కమిటీ సభ్యులు జి.రమణ సందర్శించారు. 47వ డివిజన్లోని లోతట్టు ప్రాంతాలైన బాలాజీనగర్, శాంతినగర్, హిమనీనగర్, 48వ డివిజన్‌లోని రెడ్డిపాలెం చెరువులోని మదర్ తెరిసా కాలనీ ,ఎస్టీ కాలనీలను సందర్శించి లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచిం చారు. ఈ సందర్భంగా 47వ డివి జన్లోని నవీన స్కూల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, రెడ్డి పాలెంలోని చర్చిలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి నిర్వాసితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అధికారులతో భోజనం ఏర్పాట్లు, ప్రాథమిక చికిత్స కోసం మందులు, మౌలిక సౌకర్యాలు బాత్రూమ్స్, మంచినీటి ,సౌకర్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాత

పునరావాస కేంద్రంలో పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

గుంటూరు యాదవ హైస్కూల్లో పునరావాస కేంద్రాన్ని సిపిఎం నగర కమిటీ సభ్యులు టీ.శ్రీనివాసరావు, పాతగుంటూరు శాఖ కార్యదర్శి శనగపల్లి కార్తీక్ సందర్శిం చారు. శ్రీనివాస్ మాట్లా డుతూ ప్రధాన రహదారుల వెంబడి డ్రైనలతో పాటు శివారు ప్రాంతాల్లోనూ డ్రైన్లలో ఉన్న పూడికలు తొలగించాలని కోరారు. యాదవ హైస్కూల్ పునరావాస కేంద్రంలో సుద్దపల్లి డొంక, ప్రగతినగర్ వాసులు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్ల గురించి సీపీఎం నాయకులు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

తుపాను బాధితులకు యుటిఎఫ్ సహాయం

ప్రజాశక్తి-గుంటూరు : మొంతా తుపాన్ ప్రభావంవల్ల నిరాశ్రయులైన ప్రజానీకానికి యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. స్థానిక స్తంబాల గరువులోని చేబ్రోలు మహాలక్ష్మి పుల్లయ్య హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరంలోని దాదాపు 100 మంది ప్రజలకు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు చేతులమీదుగా దుప్పట్లు అంద జేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు సామాజిక సేవా కార్యక్రమాన్ని తలపెట్టిన జిల్లా కమిటీని అభినందించారు. విద్యను అందించటమే కాకుండా, ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు వచ్చినప్పుడు ప్రజలకు సహాయం చేయటంలో యుటిఎఫ్ ఎల్లప్పుడూ ముందు ఉంటుం దన్నారు. 1990వ దశకంలో రాష్ట్రంలో కరువు వచ్చినప్పుడు గంజి కేంద్రాల ద్వారా ప్రజలకు సహాయం అందించామని, కోవిడ్ సమయంలో రూ.3.5 ఆర్థిక సాయంతోపాటు, 14 ఐసో లేషన్ కేంద్రాలు నడిపి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో యుటిఎఫ్ కార్యకర్తల కృషి చేశారని అన్నారు. అన్ని జిల్లాల్లోనూ యుటిఎఫ్ శ్రేణులు కదిలి ఇబ్బంది పడుతున్న ప్రజలకు సహాయ సహకారాలను మనోధైర్యాన్ని అండిస్తున్నారని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచు రణల విభాగం చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ యుటిఎఫ్ కార్యకర్తలు ప్రభుత్వ బడిని పరిరక్షించడంలో అగ్రభాగాన ఉండటంతోపాటు, ఇలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఎప్పుడు వచ్చినా ప్రజలకు తోడుగా నిలబడతారని, కార్యకర్తలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజా నీకానికి సహాయ

దుప్పట్లు అందచేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

సహకారాలు అందించాలని కోరారు.యూటీఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ తుఫాన్ వల్ల జిల్లాలో ఎక్కడ ఇబ్బంది వచ్చినా యుటిఎఫ్ ఉపాధ్యాయులు ప్రజలకు అండగా నిలబడాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎం.గోవిందు, బెల్లంకొండ ప్రసాదు, ఎం.డి.షకీలాబేగం, ఎం.కోటిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ బి. ఆదిలక్ష్మి, నగర నాయకులు పాల్గొన్నారు.

వరి, సోయాచిక్కుడు, పత్తికి నష్టం

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు, కాకుమాను మండలాలలో రైతులు ఖరీఫ్‌లో వరి, సోయా చిక్కుడు, పత్తి పంటలు సాగు చేశారు. కాకుమాను మండలంలో మొంథా తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల వరి సాగుచేసిన రైతులలో ఆందోళన నెలకొని ఉంది. ముదురు పంట సాగుచేసిన రైతులకు పది, పదిహేను రోజులలో పంట కోతకు సిద్ధంగా ఉంది. తుపాను గాలులకు కంకి బరువుతో పంట నేలకు ఒరిగింది. దీనివల్ల దిగుబడి తగ్గడంతోపాటు, తాలు గింజలు ఎక్కువ అయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. లేత వరి సాగుచేసిన రైతులకు ప్రస్తుత వర్షాలతో ప్రమాదం లేని పరిస్థితి ఉంది. పెదనందిపాడు, కాకుమాను మండలాలలో సోయా చిక్కుడు, పత్తి పంట స్వల్పంగా రైతులు సాగు చేశారు. సోయా చిక్కుడు 20 రోజులలో కోతకి వచ్చే పరిస్థితి ఉంది. ఈ వర్షాలతో దిగుబడి తీవ్రంగా తగ్గుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తి సాగు చేసిన రైతులు తెల్ల దోమ ఉధృతి పెరుగుతుందని, పత్తి కాయ కుళ్లిపోయి దిగుబడి తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాల్సిందిగా రైతులు కోరు తున్నారు.

నల్లమడ వాగు ఉధృతితో ఆందోళన

నల్లమడ వాగు ఉధృతితో రైతులు, ప్రజలలో ఆందోళన నెలకొని ఉంది. మొంథా తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వల్ల నల్లమడ వాగు పరిమితికి మించి ప్రవహించే అవకాశం ఉంది. కొన్నిచోట్ల కట్టలు బలహీనంగా ఉండటంతో గ్రామాల్లోకి వరద నీరు వస్తుందని ప్రజలు ఆందోళన పడుతున్నారు. నాగులపాడు పొలిమేర డొంక వద్ద

నల్లమడ వాగు కట్ట బలహీనంగా ఉండటంతో, మండల అధికారులు పరిశీలించి ఇసుక బస్తాలు సిద్ధం చేయిస్తున్నారు. అనేక సంవత్సరాల నుంచి నల్లమడ వాగు ఆధునీకరణ పనులు చేయాలని సిపిఎం, రైతు సంఘాల నాయకులు అధికారులకు విన్నవిస్తూ వస్తున్నారు. అనేకసార్లు ఆందోళనలు సైతం చేశారు. 2019 లో అప్పుడు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం గుంటూరు ఛానల్ పొడిగింపుకు, నల్లమడ వాగు ఆధునీకరణకు నిధులు కేటాయిస్తున్నామని జీవో లు జారీ చేసిన పనులు ప్రారంభించలేదు. తర్వాత అధికారంలోకి

పెదనందిపాడులో నీటమునిగిన మినుము, నేల వాలిన వరి

వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదు. రెండు సంవత్సరాల క్రితం వచ్చిన మిచౌంగ్ తుపాను ప్రభావంతో నల్లమడ వాగు అనేక చోట్ల గండ్లు పడి పెద్ద ఎత్తున పంట నష్టం జరిగింది. అనేకచోట్ల పొలాలు కోసుకుపోయాయి. రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వెంటనే నల్లమడ వాగు ఆధునీకరణ పనులు చేపట్టి రైతులు, ప్రజలను ముంపు బారి నుండి కాపాడాలని కోరుకుంటున్నారు.

పొలాల్లో నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోండి : ఉద్యాన అధికారి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పరిసర ప్రాంతాల్లో నాన్పు వాన తప్ప ఈదురు గాలులు, పెద్ద వర్షం లేకపోవటంతో పంటలకు ఇప్పటి వరకు ఇబ్బందులు లేదని మాచర్ల ఇన్‌చార్జి ఉద్యానవన శాఖ అధికారి వై.మోహన్ తెలియపరిచారు. ఆయన మాట్లా డుతూ మొంథా తుపాన్ నేపథ్యంలో క్షేత్ర పరిశీలన చేశాననీ, మిర్చి తొలిదశలోనే ఉండటంతో నష్టం లేదన్నారు. ఉద్యాన వన పంటలకు కూడా ఇప్పటి వరకు ఎటువంటి నష్టం లేదని చెప్పారు. ఈదురు గాలులు లేక పోవటంతో పంటలు వాలి పోవటం లాంటివి లేవన్నారు. రైతులు పంట పొలాల్లో నీరు నిలబడకుండా బయటకు పోయే విధంగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పంట ఎదుగుదలకు తోడ్పడే విధంగా బూస్టర్ ఎరువులు వేసు కోవాలని, అధిక తేమ వలన ఉధృతి పెరిగే అవకాశం గల తెగుళ్లు, పురుగుల నివా రణ చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు ఆగిన వెంటనే 19:19:19, 13:0:45, యూరియా వంటి పోషకాలను పంటపై చేయాలని అవసరాన్ని బట్టి సూక్ష్మ పోషకాలను కూడా పిచికారి చేసుకోవాలని నేలకొంచెం ఆరిన తర్వాత రసాయనిక ఎరువులను నేలలో వేసుకోవాలి రైతులకు సూచించారు.

సత్రశాలకు వచ్చే ప్రజలు నదిలోకి దిగవద్దు

ప్రజాశక్తి - రెంటచింతల

కృష్ణానదిలో నీటి ప్రవాహంతో పుష్కర ఘాట్లు మునిగినందు వల్ల సత్రశాలకు వచ్చే ప్రజలు, వివిధ మాలలు ధరించిన స్వాములు ఎవరూ నదిలోకి దిగవద్దని ఈవో రామిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ స్వాములు స్నానాలు చేయటానికి నాలుగు స్టోరేజ్ వాటర్ ట్యాంకులు దేవాలయం సమీపంలోనే ఏర్పాటు చేశామని చెప్పారు.

అవార్డు అందుకున్న కమలారామ్

ప్రజాశక్తి - వినుకొండ

రచయిత, కవిరత్న, నంది అవార్డ్ గ్రహీత, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు, జాషువా సమాఖ్య వేదిక గౌరవ అధ్యక్షులు కమలా రామ్ కు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు - 2025 ను అందజేసినట్లు డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు తెలిపారు. సమాజ సేవకులకు ఆర్గనైజింగ్ సేవా కమిటీ డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ జాతీయ స్వచ్ఛంద సంస్థ, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో జాతీయ అవార్డు - 2025 అందజేయడం జరిగిందని తెలిపారు.ప్రతిష్టాత్మక మైన "డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు' అందజేసినందుకు డాక్టర్.చిన్నారావ్ వెల్ఫేర్

ఈకేవైసీ నమోదులో ఈపూరుకు రెండో స్థానం

ప్రజాశక్తి-ఈపూరు

ఈకేవైసీ నమోదు 100శాతం లక్ష్యంగా పని చేస్తున్నామని ఏపీవో పుష్పరాజ్ మంగళవారం తెలిపారు. ప్రస్తుతం 75.95 శాతం నమోదుతో పల్నాడు జిల్లాలో ఈపూరు మండలం రెండో స్థానంలో ఉందన్నారు. మండలంలోని 18 పంచాయతీలలో 20,015 జాబ్ కార్డులు ఉండగా 15,201 జాబ్ కార్డులకు ఈకేవైసీ పూర్తి చేశారనీ, మిగిలిన 4814 జాబ్ కార్డులకు ఈనెలాఖరులోపు పూర్తి చేసేలా సిబ్బంది పని చేస్తున్నారన్నారు. గోపువారిపాలెం గ్రామంలో 100శాతం ఈకేవైసీ నమోదు చేయటం పట్ల ఉపాధిహామీ సిబ్బందిని డ్వామా పిడి సిద్దలింగమూర్తి, ఏపీడి ఈ.బూసిరెడ్డి అభినందించారని ఏపీవో తెలిపారు.

మట్టి ఖర్చులకు నగదు అందజేత

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణం 27వ వార్డుకు చెందిన షేక్ నాగుల్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. పల్నాడు జిల్లా వైసిపి అధ్యక్షులు, మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాలు మేరకు ఆపార్టీ మైనార్టీ నాయకులు నాగుల్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. వైసిపి మైనారిటీ నాయకులు అబ్దుల్‌జలీల్, ట్రాక్టర్ కరీముల్లా, చికెన్ బాజీ, నాగూర్, సెల్ సత్తార్, ముస్తాఫ, సయ్యద్‌కాజ, మండాది జానీ ఉన్నారు.

కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు

బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత, శ్రీకృష్ణ దేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణ

విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రి సవిత, ఎంపీ, ఎమ్మెల్యే

రాజుపాలెం-ప్రజాశక్తి

కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ .సవిత అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకష్ణ దేవరాయలు, సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణతో కలిసి మంగళవారం రాజుపాలెం మండల కేంద్రంలో పర్యటించారు. నూతన బాలికల పాఠశాల, వసతి గృహానికి స్థల పరిశీలన, అనంతరం బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో సంక్షేమ హాస్టళ్ల సంక్షేమాన్ని గాలికొదిలేసారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లో శరవేగంగా దూసుకుపోతోందన్నారు. తుపాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సవిత సూచించారు. కార్యక్రమంలో వెంకట్రామిరెడ్డి, అంచుల నరసింహారావు, తోటనరసయ్య, పూజల వెంకటకోటయ్య, అంకాల ప్రభుదాస్, పల్లపాటి పెద్దిరాజు, పులిబండ్ల సాంబశివరావు, జెట్టి కోటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, లేబాకులబ్రహ్మయ్య, కుందూరు పేతురు, చొక్కా శ్రీనివాసరావు, బుల్లెబ్బాయి, చిన్నబోయిన రాఘవ, జి. సాంబయ్య, జె. సోమయ్య, డి. శ్రీనివాసరావు, అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

అధైర్యపడకండి

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

మొంథా తుపాను తీవ్ర ప్రభావంపై కూటమి ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, నియోజకవర్గ ప్రజలు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఇచ్చిన నివేదికలు ఆధారంగా అధిక వర్షపాతంతో కలిగే నష్టాన్ని ప్రభుత్వం ఇప్పటికే అంచనా వేసిందనీ, ఏపీ సచివాలయం నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నిత్యం సమీక్షిస్తున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ట్రోల్ ఫ్రీ నెంబర్లను ప్రభుత్వం జారీ చేసిందనీ, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటుమని తెలిపారు. మాచర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులను అప్రమత్తం చేశామని, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా నేతృత్వంలో నిత్యం మానిటరింగ్ జరుగుతోందని తెలిపారు. తుపాను బాధితుల సాయం కోసం కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామని, మండలాల వారీగా కంట్రోల్‌రూం అధికారులను నియమించామని, 24 గంటలు ఏ సమయంలోనైనా మీరు సంప్రదించవచ్చని తెలిపారు. ఫోన్ నెంబర్ల వివరాలు మండలాలు వారీగా కారంపూడి మండలం 70930 04566, దుర్గి మండలం 95732 71041, రెంటచింతల 99899 91002, వెల్దుర్తి 63005 02015, మాచర్ల 63028 17715, మాచర్ల మున్సిపాలిటీ 9849905838.

ప్రజల ప్రాణ రక్షణే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర తుపాను పరిస్థితుల దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పటిష్ట చర్యలు చేపట్టిందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రజల ప్రాణాల రక్షణే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని తెలిపారు. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తుపాను హెచ్చరికలు రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ యంత్రాంగాన్ని వెంటనే అప్రమత్తం చేశారన్నారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రాణ నష్టం జరగకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆంజనేయులు తెలిపారు. దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం నూతన అప్రమత్తతా వ్యవస్థను అమలులోకి తెచ్చిందన్నారు. రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా, అమరావతిలో ఉన్న ఆర్టిజీ సెంటర్ నుంచి నేరుగా రాష్ట్రంలో తుపాన్ వల్ల ప్రభావితమయ్యే వివిధ తీర ప్రాంత గ్రామాలకు మైకుల ద్వారా అప్రమత్తం చేసే అవకాశం ఈ కొత్త వ్యవస్థ ద్వారా కల్పించబడిందని చెప్పారు. పంట నష్టాల గురించి భయపడాల్సిన అవసరం లేదని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ, నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. వినుకొండ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎలాంటి సమస్య తలెత్తినా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు వినుకొండలోని తన కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు. కూటమి నాయకులు కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొనాలని, విపత్తు సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

అవిశ్వాసంతో వీగిన మండల పరిషత్ అధ్యక్ష పదవి

ముప్పాళ్ల : ముప్పాళ్ల మండల పరిషత్ అధ్యక్ష పదవి అవిశ్వాస తీర్మాన ఉత్కంఠకు మంగళవారం తెరపడింది. రుద్రవరం ఎంపిటిసి సభ్యులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కళ్ళం వీర భాస్కర్ రెడ్డి మండల పరిషత్ అధ్యక్షురాలు మారూరి పద్మ పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించగా అందుకు అను కూలంగా ఏడుగురు ఎంపిటిసి సభ్యులు ఓటు వేశారు. వైసీపీకి చెందిన మారూరి పద్మపై ఎంపిటిసి సభ్యులు ఆర్డీవోకు ఇచ్చిన అవిశ్వాస తీర్మాన నోటీసుపై మంగళవారం ముప్పాళ్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధి కారి సత్తెనపల్లి ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. మొత్తం 12మంది ఎంపిటిసి సభ్యుల లో ఒకరు మృతి చెందగా 11మంది ఎంపిటిసి సభ్యులలో అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిన సభ్యుడితో కలిపి మొత్తం ఎనిమిది మంది సమావేశానికి హాజరై అవిశ్వాస తీర్మానా నికి అనుకూలంగా ఓటు వేయడంతో ఆమె అధ్యక్ష పదవిని కోల్పోయారు.

రైతులతో మాట్లాడున్న వ్యవసాయాధికారి జగ్గారావు

పంటలపై పర్యవేక్షణ

ప్రజాశక్తి - నాదెండ్ల / యడ్లపాడు

నాదెండ్ల, ఎడ్లపాడు గ్రామాల్లో జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గా రావు మంగళవారం పర్యవేక్షించారు. నాదెండ్ల గ్రామ రైతులతో మాట్లాడుతూ మొంథా తుఫాన్ గురించి, రైతులు పడే ఇబ్బందులు, రైతులు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి అడిగి వారితో ముచ్చటించారు. ఆ తర్వాత మొంథా తుఫాన్ వాటి ప్రభావిత మండలాలు, రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పల్నాడు జిల్లాలో సాగు చేస్తున్న పత్తి, ఇతర వాణిజ్య పంటలు, పండిస్తున్న రైతులకు తమ పొలాల్లో వీలైనంత త్వరగా అధికంగా ఉన్న నీటిని తీసి వేయాలని, పంట ఎదుగుదలకు తోడ్పడే బూస్టర్ ఎరువులు వేసుకోవాలని, తెగుళ్లు, పురుగులు నివారణ చర్యలు గురించి వివరించారు. వ్యవసాయాధికారులు తమ మండల హెడ్ క్వార్టర్‌లో రైతులకు అందుబాటులో ఉండాలని, ఈ మొంథా తుఫాన్ ఔట్‌రిచ్ ప్రోగ్రామ్స్ రైతులతో నిర్వహిం చాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి శ్రీలత మాట్లా డుతూ పంట నష్టాలు జరిగితే తక్షణం వ్యవసాయ సహాయ కులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయకులు లక్ష్మణ్ నాయక్, శివారెడ్డి, అనిల్, ఎడ్లపాడుమండల వ్యవసాయాధికారి హరి ప్రసాద్, ఏఈఓ జీవన్, వ్యవసాయ సహాయకులు అనుపమ, బిలాల్, ఎడ్లపాడు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

సిబ్బందితో కలిసి లోతట్టు ప్రాంతాలు పరిశీలిస్తున్న ఆర్డీవో

లోతట్టు ప్రాంతాలను ఆర్డీవో పరిశీలన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మొంథా తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సత్తెనపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి జి రమణ కాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆర్డిఓ అధికారులతో కలిసి లోతట్టు ప్రాంతాలు, లోలెవెల్ చట్టాలను పరిశీలించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి ఆదేశించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఆర్డీవో వెంట తహశీల్దార్ చక్రవర్తి , ఒవిన్యా మున్సిపల్ అధికారులు ఉన్నారు.

ప్రజాశక్తి - రాజుపాలెం

మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అనుపాలెం సొసైటీ చైర్మన్ తోట నరసయ్య తెలిపారు. మంగళవారం రాజుపాలెం మండల కేంద్రంలో టీడీపీ సీనియర్ నేత, మండల కాపు సంఘ నాయకులు పులిబండ్ల సాంబశివరావు, మాజీ సర్పంచ్ జెట్టి కోటేశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లేబాకుల బ్రహ్మయ్యతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట నరసయ్య మాట్లాడుతూ అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కాలువలు, వాగులు పొంగి పార్లే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో పులిబండ్ల సాంబశివరావు, జెట్టి కోటేశ్వరరావు, లేబాకుల బ్రహ్మయ్య, చొక్కా బుల్లెబ్బాయి, తోట సుభాష్, యమర్తి వెంకట్రావు, వి.నాగేశ్వరరావు, కూటమి నేతలు పాల్గొన్నారు.

జనసైనికునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మాచర్లరూరల్

మాచర్ల పట్టణం వీరభద్రస్వామి దేవాలయం సమీపంలో నివాసముండే జనసైనికుడు మోడేపల్లి సంతోష్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ప్రముఖ న్యాయవాది, జనసేన నాయకులు బత్తుల బాబురావు మంగళవారం సంతోష్ గృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు అందజేశారు. జనసేన పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని సంతోష్‌కు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కొమెర అమరయ్య, చరక బాలయ్య, ఉప్పుతోళ్ల ప్రసాదు, కొమెర శ్రీను, బత్తులశివ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - వినుకొండ

పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం విశేషమైన సేవలు అందిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ వారు అభినందనీయులని బొల్లాపల్లిలోని బండ్లమోటు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విశ్రాంత ఉపాధ్యాయులు నాగేంద్రుడు మాస్టారు సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. క్లబ్ అధ్యక్షులు యేరువ వెంకట నారాయణ మాట్లాడుతూ మేము అందించే మెటీరియల్ సక్రమంగా వినియోగించుకొని క్రీడల్లో ప్రావీణ్యం సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. రోటరీ జిల్లా ముఖ్యులు అలా శ్రీనివాసరావు, ముత్తినేని గిరిబాబు, అడ్మినిస్ట్రేటర్ కూచి రామాంజనేయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ ఆగేవరకు ప్రజా ఉద్యమం

ప్రజాశక్తి - క్రోసూరు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపేవరకు ఉద్యమం ఆగదని క్రోసూరు మండల వైసీపీ అధ్యక్షుడు వెలది అప్పారావు, నాయకులు అనుముల కోటిరెడ్డి, రోశిరెడ్డి అన్నారు. క్రోసూరు మండలంలోని అందుకూరు బాలుమర్రు గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు గ్రామాల్లోని ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి సంతకాలు చేశారన్నారు. అందుకూరు గ్రామపార్టీ అధ్యక్షుడు ఏ. రోశయ్య, వి. వెంకటేశ్వర్లు, జె.సుధీర్, ఏ.శ్రీను, ఏ.రమేష్, ఎం.రమేష్, ఎం.కృష్ణ, నాగేశ్వరరావు, ఎర్రబాలెం నల్లగొండ వెంకయ్య, బాలుమర్రు గ్రామపార్టీ అధ్యక్షుడు జె.రవి, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, జె.వెంకటేశ్వర్లు, వెంకయ్య, నరసింహారావు, వీరయ్య పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలలో మెరుగైన సేవలు

ప్రజాశక్తి - తెనాలి

మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో మండల పరిధిలో అన్ని గ్రామాలలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. గ్రామ గ్రామాన పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే నందివెలుగులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి 31 మందిని, పెదరావూరు పునరావాస కేంద్రానికి 56 మందిని, కొలకలూరు జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన శిబిరానికి 76 మందిని తరలించారు. విద్యుత్, తాగునీరు, చిన్న పిల్లలకు పాలు, రొట్టెలు, భోజన సౌకర్యాన్ని కల్పించారు. పునరావాస కేంద్రాలలో ఆరోగ్య సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది సహాయక చర్యలలో నిమగ్నమయ్యారు. తహశీల్దార్ కెవి గోపాలకష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ తుఫాను ప్రభావం మంగళవారం రాత్రి, బుధవారం తీవ్రంగా ఉంటుందని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని చెప్పారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే అధికారుల దష్టికి తేవాలన్నారు. సహాయక శిబిరాలలో తలదాచుకున్న వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

చంద్రబాబుకు ధన్యవాదాలు

ప్రజాశక్తి - మంగళగిరి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవంబర్ ఏడవ తేదీ నుండి సమగ్ర కులగణన నిర్వహణకు సిద్ధపడడాన్ని బీసీ సమాజం హర్షిస్తుందని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అన్ని కులాల జనగణనతో ఏయే సామాజిక వర్గాలకు ఎంతెంత రిజర్వేషన్లు కేటాయించాలో నిర్ధారించుకోవచ్చున్నారు. గతంలో సుప్రీం కోర్టు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించ కూడదంటూనే, ఆయా సామాజిక వర్గాల జనాభా ఎంతఉందో సరైన ఎంపరికల్ డేటా ఉంటే ఆ మేరకు రిజర్వేషన్లు పెంచుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. అందుకు ముందుగా సుప్రీం 50శాతం పరిమితిని ఎత్తి వేసేలా చట్టం చేయాలన్నారు.

పునరావాస కేంద్రాలను కలెక్టర్ తమీం అన్సారియా పరిశీలన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

పునరావాస కేంద్రంలో అధికారులతో కలెక్టర్ తమీం అన్సారియా

మొంథా తుఫాను కారణంగా గూడు లేక, లోతట్టు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఎంటీఎంసీ పరిధిలోని ఇప్పటం, రాధా రంగానగర్ పునరావాస కేంద్రాలను మంగళవారం గుంటూరు జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా తాడేపల్లి మండల అధికారులతో కలిసి సందర్శించారు. పేదలకు అందుతున్న సహాయక చర్యలపై తాడేపల్లి మండల తాసిల్దార్ డి సీతారామయ్యను వివరాల అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఇప్పటం ఎంపీపీ స్కూల్లో 17 కుటుంబాలు, రాధా రంగా నగర్ పునరావాస కేంద్రంలో 30 కుటుంబాల పేదలకు టిడిపి నాయకులు అల్పాహారం, పాలు అందజేశారు. ఆమె వెంట తాడేపల్లి తహశీల్దార్ డి సీతారామయ్య, రెవెన్యూ అధికారులు, వడ్డేశ్వరం, ఇప్పటం గ్రామాల సచివాలయ అధికారులు ఉన్నారు.

కొత్తపేట పాఠశాలలో బాధితులతో మాట్లాడుతున్న జెసి

మంగళగిరిలో జాయింట్ కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి - మంగళగిరి

మొంథా తుపాను దృష్ట్యా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో మంగళవారం జాయింట్ కలెక్టర్ మంగళగిరి పట్టణంలోని పునరావాస కేంద్రాలను తనిఖీ చేశారు. పునరావాస కేంద్రాలలో పారిశుధ్యం, మంచినీరు భోజన సౌకర్యాలను పరిశీలించారు. కేంద్రాల్లో ఉన్న పిల్లలకు పాలు అందించాలని, అల్పాహారం, భోజనం, సురక్షితమైన తాగునీరు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్లు, విద్యుత్తు దీపాలు, ఫ్యాన్లు సక్రమంగా పనిచేసే విధంగా పర్యవేక్షణ ఉండాలన్నారు. జిల్లా యంత్రాంగానికి ప్రజల సహకరించి పునరావాస కేంద్రాలకు తరలి రావాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లోని ప్రజలకు దుప్పట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 0863 2234014 ఏర్పాటు చేశామని దీంతోపాటు డివిజన్, మండల స్థాయిలోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు తుపాను దృష్ట్యా ఇంటి వద్దనే ఉండాలని పిలుపునిచ్చారు. సరిపడా నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. గాలి వేగం ఎక్కువగా ఉంటుందని, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు చెట్ల కింద, నీటి వనరులు వద్ద, బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని తెలిపారు. కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, మంగళగిరి కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కే శకుంతల, తహశీల్దార్ దినేష్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

విరిగిన చెట్టు, నేలవాలిన విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి - చేబ్రోలు

కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మంగళవారం మధ్యాహ్నం ప్రక్కనేవున్న తాటి చెట్టు విరిగి పడటంతో కరెంటు స్తంభం పడిపోయింది. కొద్దిపాటి గాలికే స్తంభం పడిపోవడంతో శేకూరు, వీరనాయకుని పాలెం గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ప్రజలు తాగు నీటి సరఫరాకు ఇబ్బంది పడకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రశాంతి, సుజన ప్రత్యామ్నాయంగా జనరేటర్ ఏర్పాటు చేశారు. విద్యుత్‌సిబ్బంది కరెంటుస్తంభాన్ని, పంచాయతీ అధికారులు చెట్లను తొలగించే పనులు చేపట్టారు.

అప్రమత్తమైన అధికార యంత్రాంగం

పరిశీలించిన సబ్ కలెక్టర్ .... అందుబాటులో సిబ్బంది

కోతకు గురైన కాలువ గట్టుకు తాత్కాలిక మరమ్మతులు

విద్యుత్తును పునరుద్ధరిస్తున్న సిబ్బంది

పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

చిలువూరు గ్రామం పునరావాస కేంద్రంలో భోజన సౌకర్యం

ప్రజాశక్తి - దుగ్గిరాల

బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను తీరానికి సమీపిస్తున్న కొద్ది ప్రజలు, అధికార యంత్రాంగంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అధికార యంత్రాంగం అప్రమత్తమై ఎప్పటికప్పుడు పరిస్థితులు సమీక్షిస్తుండగా, సిబ్బంది విధుల నిర్వహణలో నిమగ్నమై ఉన్నారు. వర్షాన్ని లెక్కచేయకుండా యుద్ధ ప్రాతిపదికన సమస్యలను పరిష్కరిస్తున్నారు. దుగ్గిరాల పాతలాకుల సమీపంలో కోతకు గురైన కొమ్మమూరు కాలువ (మద్రాస్ కాలువ) గట్లను జలవనరుల శాఖ అధికారులు, సిబ్బంది తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. మరో వైపు విద్యుత్ సిబ్బంది ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటోంది. రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది పరిస్థితి జఠిలం కాకముందే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మండల కేంద్రమైన దుగ్గిరాలకు చెందిన స్వచ్ఛంగా సేవా సంస్థ దోస్త్ పునరావాస కేంద్రాలలో ఉన్న వారికి భోజన సదుపాయాలు అందించే బాధ్యతలు తీసుకుంది. చిలువూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పునరావాస కేంద్రాలలో ఉన్నవారికి భోజన సదుపాయాలు కల్పించారు. మండలంలోని తొమ్మిది పునరావాస కేంద్రాలలో 277 మందిని చేర్పించినట్లు తహశీల్దార్ ఐ.సునీత తెలిపారు. మరో పక్క రైతులు చేలలో నీరు నిల్వ ఉండకుండా వర్షం నీటిని బయటకు పంపించే ప్రయత్నంలో ఉన్నారు. జలవనరుల శాఖ వారు చేలలో నీరు బయటకు వెళ్లేందుకు పంట కాలువలకు పూర్తిస్థాయిలో సాగునీరు సరఫరా నిలిపివేశారు. మంగళవారం ఉదయం వరకు మండల కేంద్రం దుగ్గిరాల లో 35.8 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు రికార్డు అయింది. మంగళవారం సాయంత్రం నుంచి ఈదురు గాలులు ప్రారంభమవు తున్నాయి.

తెనాలి సబ్ కలెక్టర్ అంజన సిన్హా మంగళ వారం మండలంలోని ఈమని గ్రామంలో వర్షంలోనే పర్యటించారు. తుపాను కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గర్భిణీలను తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాలింతలను స్థానిక పీహెచ్సీలో చేర్పించా రు. 24గంటలు అందుబాటులో ఉండి వైద్య సదుపాయా లు కల్పించాలని వైద్యసిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి టి నరసింహారెడ్డి డాక్టర్ రహీమున్నీసా ఈవోపీఆర్డి జవహర్లాల్ నెహ్రూ గ్రామ కార్యదర్శి రామ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

తుఫాను నేపథ్యంలో కొల్లిపర మండల అధికారులు అప్రమత్తమయ్యారు మండలంలోని తూములూరువల్లభాపురం అత్తోట దంతులూరు గ్రామాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి భోజన వసతి కల్పించారు. పూరి గుడిసెలు, కట్టల మీద ఉన్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. వృద్ధులు, బాలింతలు, గర్భిణీలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏదైనా అవసరమైతే తెలియపరచాలని అధికారుల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచారు. తునాను తీరం దాటే సమయంలో భారీ వర్షాలు భారీ గాలుల వీచే అవకాశం ఉన్నందున ప్రజలు భారీ వృక్షాల కింద ఉండవద్దని సూచించారు. తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ సిద్ధార్థ తెలిపారు. మండల ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్ పిహెచ్సి డాక్టర్ నేహారెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి పర్యవేక్షిస్తున్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

మొంథా తుఫాన్ తీవ్రత నేపథ్యంలో ఎప్పటికప్పుడు వాతావరణం పరిస్థితులను నేరుగా ప్రజలకు ప్రచారం చేయుట ద్వారా ఆస్తి ప్రాణ నష్టం కలుగకుండా అధికారులు అప్రమత్తం చేసినట్లు మండల ప్రత్యేకాధికారి, జాయింట్ డైరెక్టర్ ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ఏ.రాజ్యలక్ష్మి, తహశీల్దార్, కె.శ్రీనివాస శర్మ, ఎంపీడీవో టి.ఊహారాణి అన్నారు. సోమవారం నుంచి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నివాస గృహాలు ఇబ్బందిగా ఉన్న 327 మందిని పునరావాస కేంద్రానికి తరలించి భోజన, తాగునీటి వైద్య ఆరోగ్య సదు పాయాలను అందిస్తున్నట్లు తెలిపారు. తుఫాను ప్రభావ తీవ్రత తగ్గే వరకు ప్రజలు నిత్యవసరాలు, పాలు, తాగునీరు, మందులు ముందుగానే తెచ్చుకుని ఇంట్లో ఉంచుకోవాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ, మండల స్థాయి అధికార యంత్రాంగాన్ని 24/7 సమన్వయంతో పని చేసేందుకు అప్రమత్తం చేశామన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్త కుండా మండలంలో మొత్తం 21జనరేటర్లు, 10నీటి ట్యాం కర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుపాను తీవ్రత దృష్ట్యా మండల, గ్రామస్థాయి, సచివాలయ ఉద్యోగులకు తుఫాన్ ప్రభావం తగ్గేవరకు పనిలో ఉండాలని ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ప్రజలూ వారి ఆరోగ్యం, శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పునరావాస కేంద్రంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే, ఎస్పి పర్యటన

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని తుపాను పునరావాస కేంద్రాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు పరిశీలించారు. అక్కడ ఉన్న వారికి మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి పునరావాస కేంద్రంలోని వారి కి దుప్పట్లు అందజేశారు. నల్లమడ వాగులో పడిన ఇసుక మేట లను, ముళ్ళ చెట్లను అత్యవసర నిధులతో వెంటనే బాగు చేయా లని అధికారులను ఆదేశించారు.

గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మంగళవారం పరిశీలించారు. పెదనందిపాడు వంతెన వద్ద నల్లమడ వాగు ఉధృతిని పరిశీలించారు. పెదనందిపాడు ఎస్సీ హాస్టల్లో ఏర్పాటు చేసిన తుపాను పునరావాస కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఉన్నవారికి స్వయంగా భోజనం వడ్డించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పునరావాస కేంద్రంలో ఉన్నవారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. వారి వెంట ప్రత్తిపాడు సిఐ జి.శ్రీనివాసరావు, పెదనందిపాడు ఎస్ఐ ఏ.మధుపవన్ ఉన్నారు. తహశీల్దార్ ఎస్ హేనాప్రియ, ఎంపీడీవో స్వామిరెడ్డి మండలంలో చేపట్టిన ఏర్పాట్లను ఎస్పీకు వివరించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కె.రాంబాబు, నాయకులు జి.శ్రీనివాసరావు, బండి నాగేశ్వరరావు, దివ్వి నాగరాజు, పెద్ది గోపి పాల్గొన్నారు.

వర్షం పడిన ప్రతిసారీ మాకు పునరావాసాలే

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వర్షం పడిన ప్రతి సంవత్సరం మా ఇల్లు మునిగి మేము పునరావాస కేంద్రాల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ప్రజలు ఎమ్మెల్యే రామాంజనేయులుతో విన్నవించుకున్నారు. మొంథా తుపాను ప్రభావం కారణంగా పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలను మంగళ వారం ఆయన పర్యటించారు వారికి కేటాయించిన గదులను పరిశీలించారు. వారితో మాట్లాడినపుడు వారు మా ఏరియా అంతా ఒకే ఇంటిలో నాలుగైదు కుటుంబాలు ఉంటున్నామని గతంలో మాకు ప్లాట్లు ఇచ్చారు అందులో ఇల్లు కట్టారు కానీ అవి మెరవ తేలకుండా కట్టడంతో వర్షం పడినపుడు నీళ్ళు ఇళ్లలోకి చేరుతుందని తెలిపారు. అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. స్పందించిన ఎమ్మెల్యే అక్కడ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎవరికైతే ఇళ్లు లేని వారికి స్థలాలు ఇస్తామని తెలిపారు. అనంతరం అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి శాఖ వారీగా సమీక్ష చేశారు. అధికారులందరూ సహాయక చర్యలలో భాగంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం జరగకూడదని తెలిపారు. చిన్న కొండ్రు పాడు బ్రిడ్జి ప్రమాద భరి తంగా ఉందని మీడియా ప్రతినిధులు తెలియ జేయగా వెంటనే సంబంధిత అధికారితో మాట్లాడి వెంటనే దానికి ఎస్టిమేషన్ వేసి రెండు రోజులలో ఇవ్వాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట మండల స్పెషల్ ఆఫీసర్ బి.రవీంద్రబాబు, తహశీల్దార్ సుజాత, ఎంపిడిఓ శివ పార్వతి, ఎంఇఓ రమాదేవి,లీలారని, పంచాయతీ కార్యదర్శి షేక్‌ఖాజా, నాయకులు గింజుపల్లి వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, సుబ్బారావు, బాగ్యారావు, పెంటరెడ్డి ఉన్నారు.

మండలంలో వ్యవసాయాధికారి పర్యటన

ప్రజాశక్తి - చేబ్రోలు

మొంథా తుపాను నేపథ్యంలో మండలంలో వ్యవసాయ అధికారి పి.ప్రియదర్శిని మంగళవారం పర్యటించారు. రైతులు తమ పంటలను సంరక్షించుకునేందుకు, సరైన యాజమాన్య పద్ధతులను అనుసరించాలని ఆమె రైతులకు సూచనలు చేశారు. వరి పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా తొలిగించి, అనంతరం ఎకరాకు 25కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ వేయాలన్నారు. పొడి తెగులు నివారణకు లీటర్ నీటికి మి.లీ ప్రోపీకోనాజోల్ లేదా 2మి.లీ హెక్సాకోనాజోల్ పిచికారి చేయాలని తెలిపారు. అగ్గితెగులు, మానుకాయ తెగులు నివారణకు ఇదే మోతాదులో మందులు పిచికారి చేయా లన్నారు. ఆమె వెంట రైతులు, గ్రామవ్యవసాయ సహాయకులు ఉన్నారు.

తూర్పు డివిజన్‌లో డిఎస్‌పి పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మొంథా తుపాన్ దృష్ట్యా గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ పరిధిలోని కొత్తపేట,పాత గుంటూరు లాలాపేట పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని లోతట్టు ప్రాంతాలు, తుఫాను షెల్టర్స్‌ని ఈస్ట్ డి.యస్.పి. అబ్దుల్ అజీజ్ మంగళవారం పరిశీలించారు. ప్రజలకు తగిన సూచనలు చేసారు. మంగళవారం రాత్రి నుంచి మొంథా తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉన్నాయని, ఈ తరుణంలో ఎటువంటి సంఘటనలకు తావులేకుండా ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని ఆదేశించారు. తుపానుకు పూర్తి అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 0863 2234014 ఏర్పాటు చేశామని తెలిపారు. పూరి గుడిసెలు, తాత్కాలిక గుడారాలు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరు ఉండరాదని స్పష్టం చేశారు. ప్రజలు తుఫాను దష్ట్యా ఇంటి వద్దనే ఉండాలని పిలుపునిచ్చారు. మూడు రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. గాలి వేగం ఎక్కువగా ఉంటుందని, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు చెట్ల కింద, నీటి వనరులు వద్ద, బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని సూచించారు. ఏదైనా సమాచారం లేదా సహాయం కోరుకు పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8688831568 లేదా112 నంబర్లని సంప్రదించగలరు అని తెలియజేసారు.

దూరవిద్య ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో గత జులై ఆగస్టు నెలలో జరిగిన ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, సైకాలజీ, మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీ, ఎంసీఏ ల మొదటి సెమిస్టర్ ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. ఫలితాలను యూనివర్సిటీ దూరవిద్య వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. రీవాల్యుయేషన్ కొరకు ఒక్కొక్క పేపర్ కు రూ.960 లు చొప్పున చెల్లించి నవంబర్ 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని అసిస్టెంట్ రిజిస్టర్ డి కోదండపాణి తెలిపారన్నారు.

7న ఎన్‌జి రంగా సాహిత్య పురస్కారం-2025 ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు

ఆచార్య ఎన్‌జిరంగా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు ఎన్‌జి రంగా ఫౌండేషన్ పురస్కారం 2025 సంవత్సరానికి రచయిత్రుల నుండి కథా సంపుటాలను ఆహ్వానించగా ఈఏడాది ప్రథమ బహుమతి సి.యమున రాసిన 'కరిగిపోని కలలు, ద్వితీయ బహుమతి 'జీవితాన్ని ప్రేమించు' రచయిత్రి పెబ్బలి హైమావతిలను ఎంపిక చేసినట్టు ఆచార్య ఎన్‌జి రంగా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు తెలిపారు. నవంబర్ 7వ తేదీ స్థానిక బృందావన్‌గార్డెన్స్, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో జరిగే ఆచార్య ఎన్‌జి రంగా జయంతి సభలో విజేతలకు నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందించనున్నట్లు సీతారామారావు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ ఉమేష్, ముసుగులో నిందితుడు

అమ్మవారి నగలు దొంగిలించిన పూజారి అరెస్ట్

రూ.20 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి - తెనాలి

గుడిలో పూజారిగా పనిచేస్తున్న వ్యక్తి అమ్మవారి మెడలో నగలు అపహరించి, పోలీసులకు పట్టుబడిన వైనం సామెతను నిజం చేసింది. రూరల్ పోలీస్ స్టేషన్లో సీఐ ఆర్ ఉమేష్ మంగళవారం వెల్లడించిన వివరాల ప్రకారం కొల్లిపర మండలం హనుమాన్ పాలెంలో ఉన్న శ్రీ శ్రీ కాశి అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి అలంకరించిన నగలు మాయమయ్యాయి. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసిన కొల్లిపర పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే వాస్తవాలు వెల్లడయ్యాయి. ఆలయంలో రెండున్నర సంవత్సరాలుగా పూజారిగా పని చేస్తున్న అదే గ్రామానికి చెందిన పన్నాల దుర్గా జయరాం అలియాస్ జయరాం దోపిడీకి పాల్పడినట్లు గుర్తించారు. జల్సాలకు అలవాటు పడిన పూజారి విలాసవంతమైన జీవితం కోసం డబ్బు సంపాదనే ధ్యేయంగా అమ్మవారికి అలంకరించిన బంగారు వడ్డాణం, రెండు బంగారు గాజులు, బంగారపు రాళ్లపోగులు, బంగారపు అరవంకి, నల్లపూసల గొలుసు, బంగారపు తాడు, బంగారపు సూత్రాలు పెద్దవి రెండు, చిన్నవి రెండు, బంగారపు పాపడిబిళ్ళ, కాసులపేరు, మాటీలు జత, బొట్టు బిళ్ళ, ముక్కెర పై కన్నేసి, ఒక్కొక్కటిగా అపహరిస్తూ వాటి స్థానంలో నకిలీ వస్తువులు చేయించి అలంకరించాడు. విషయం పసిగట్టిన గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, అపహరణకు గురైన రూ.20 లక్షల విలువైన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టుకు హాజరు పరిచారు. సమావేశంలో రూరల్ ఎస్సై ఆనంద్, కొల్లిపర ఎస్సై ఆర్ కోటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ రామకోటేశ్వరరావు, కానిస్టేబుల్ శివరామకష్ణ పాల్గొన్నారు. డీఎస్పీ బి జనార్ధన రావు, సిఐ ఆర్ ఉమేష్ ఆధ్వర్యంలో కేసును చాకచక్యంగా దర్యాప్తు చేసిన కొల్లిపర పోలీసులను ఎస్పీ అభినందించినట్లు సీఐ తెలిపారు.

జిఎంసిలో షిఫ్ట్‌ల వారీగా కమాండ్ కంట్రోల్ రూమ్

ప్రజాశక్తి-గుంటూరు

తుపాను సమస్యలపై ప్రజల సౌకర్యార్థం గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా ఓర్పుతో ప్రజల నుండి అందే పిర్యాదులను స్వీకరించాలని అన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌కి అందే పిర్యాదులను క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పిర్యాదు తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా పునరావాస కేంద్రాలకు వస్తున్న ప్రజల వివరాలు, జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నివేదికలను అదనపు కమిషనర్ సమీక్షించి చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా అధికవర్షాలు కురిసే అవకాశం ఉందని, వర్షాలవలన ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే నగర పాలకసంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్లకు 0863-2345103, 9849908391 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. గుంటూరు నగరంలో 12 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించుట జరిగిందని, సదరు ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్త చర్యలు కూడా తీసుకున్నామన్నారు. ముఖ్యంగా ప్రజలు పురాతన భవనాలలో ఉండవద్దని, పురాతన భవనాలలో ఉంటున్న ప్రజలు నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలోకి రావాలని, ఆయా కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పాటు చేశామని తెలియ చేశారు. సదరు కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఇంచార్జ్ యస్.ఈ సుందరరామిరెడ్డి, మేనేజర్ బాలాజీ బాషా, వివిధ డివిజన్ల కర్పోరేటర్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న మేయర్, కమిషనర్

తుపాను చర్యలపై యుద్ధప్రాతిపదికన చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

మొంథాతుపాన్ ప్రభావం వలన నగర ప్రజలు ఇబ్బంది పడకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడైనా సమస్య ఉంటే తమ దష్టికితెస్తే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. మంగళవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి బొంగరాలబీడులోని వెంగమాంబసత్రం, మిర్చియార్డ్ రైతు విశ్రాంతి భవనంలో నగరపాలకసంస్థ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించి, వసతులు, ఏర్పాట్లపై అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తుపాన్‌ని ఎదుర్కోవడానికి జిఎంసి ఆధ్వర్యంలో విస్తృత చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో సమగ్ర మౌలిక వసతులు కల్పించి, ఆహారం, త్రాగునీరు అందించడం జరుగుతుందని, ఎక్కడా లోపాలు తలెత్తకుండా నోడల్ అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, తుపాన్ నేపధ్యంలో గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో 74 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, వాటిలో ప్రస్తుతం 1700 మంది ఉన్నారని, మంగళవారం రాత్రికి వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. పునరావాస కేంద్రాల్లో అన్నిరకాల సదుపాయాలు కల్పించామని, లోతట్టు ప్రాంతాల ప్రజలు తమ సమీప కేంద్రాలకు వెళ్లాలని కోరారు. చిన్న పిల్లలకు బిస్కెట్లు, పాలుకూడా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించామన్నారు. నగరంలో ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం కలగకూడదని అన్నారు. జిఎంసి పరిధిలోని 3 నియోజకవర్గాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, మేజర్ డ్రైన్లలో పూడికతీత పనులు చేపట్టామన్నారు. ఎక్కడ సమస్య తలెత్తినా తక్షణం జిఎంసి కమాండ్ కంట్రోల్ రూమ్‌కి సమాచారం అందించాలని సూచించారు.పర్యటనలో జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, నోడల్ అధికారులు, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు, అధికాలరు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రంలో ఆహారం వడ్డిస్తున్న మేయర్, కమిషనర్

బాధ్యత గల పౌరులుగా ఎదగండి

జాతి నిర్మాణం, దేశాభివృద్ధికి కృషి చేయాలి : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ మధుమూర్తి

ఘనంగా ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ స్నాతకోత్సవం : ప్రతిభ గల విద్యార్థులకు గోల్డు, సిల్వర్ మెడల్స్ ప్రదానం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఉన్నత ఉద్యను పూర్తి చేసిన ప్రతి విద్యార్థి సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ముధుమూర్తి పిలుపునిచ్చారు. జాతి నిర్మాణం, దేశాభివృద్ధిలో భాగస్వామ్యం పెరగాలని కోరారు. ప్రపంచస్థాయి సంస్థల్లో కీలక పాత్ర పోషించేందుకు అవసరమైన జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. మంగళవారం ఉదయం నీరు కొండలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ 5 వ స్నాతకోత్సవానికి డాక్టర్ మధు మూర్తి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసం గించారు. యూనివర్సిటీ కులపతి డాక్టర్ టి ఆర్ పారవేందర్ అధ్యక్షతన జరిగిన స్నాతకోత్సవంలో మధుమూర్తి విద్యార్థులకు పలు సూచనలు చేశారు ఎస్ఆర్ఎం వంటి అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీలో బీటెక్ చదువులు పూర్తి చేసిన విద్యార్థులకు టిసిఎస్, కాగ్నిజెంట్, గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు మెరుగైన అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విజనరీ 'రోడ్ మ్యాప్ తో ముందుకు సాగుతుందన్నారు. ఎంతో శక్తివంతమైన గూగుల్ ఏఐ డేటా సెంటర్ విశాఖకు మంజూరు కావడము ఎంతో గొప్ప విషయం అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తరపున స్నాతకోత్సవానికి తాను హాజరయ్యానని మంత్రి లోకేష్ విద్యార్థులకు తన అభినందనలను మెసేజ్ ద్వారా పంపారని వివరించారు. యూనివర్సిటీ ఫౌండర్ ఛాన్సర్ డాక్టర్ టి ఆర్ పారివేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి విజనరీ లీడర్ అన్నారు చంద్రబాబు నాయుడు కోరిక మేరకే ఏపీలో యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు ఇక్కడ చదువుకున్న విద్యార్థులకు విశ్వవ్యాప్తంగా ఎక్కడైనా మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ డిగ్రీలు అందుకున్న విద్యార్థులు వర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు శాంతి సహనంతో విజయ సోపానాలు అధిరోహించవచ్చని తెలియజేశారు ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ సతీష్ కుమార్ వార్షిక నివేదికను సమర్పించారు

డిగ్రీలు, బంగారు, వెండి పతకాలు ప్రదానం

ఈ సందర్భంగా 2020-25 విద్యా సంవత్సరంలో బిటెక్, పిహెచ్డి, బిఏ, బీకాం చదువులు పూర్తి చేసుకున్న 1877 మంది విద్యార్థులకు డిగ్రీలు, ఇందులో ప్రతిభ గల విద్యార్థులకు బంగారు, వెండి పతకాలను ప్రధానం చేశారు అనంతరం విద్యార్థులతో కులపతి పారివేందర్ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం ట్రస్ట్ సభ్యురాలు మణిమంగై, ఎస్ఆర్ఎం గ్రూపు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి నారాయణరావు, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్ డీన్‌లు డాక్టర్ విష్ణుపత్, వినాయక కల్లూరి, డాక్టర్ ఎన్వి రమణ రావు, డాక్టర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

92 పునరావాస కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

మొంథా తుపాను దృష్ట్యా జిల్లా యంత్రాంగం వివిధ ప్రాంతాల్లో మంగళ వారం 92 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో 5,983 మందికి ఆశ్రయం కల్పించారు. ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ఊహిస్తే.. అచ్చట నుండి తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించండి అంటూ జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మొంథా తుపాన్ తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉన్నాయని, ఈ తరుణంలో ఎటువంటి సంఘటనలకు తావులేకుండా పునరావాస కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పూరి గుడిసెలు, తాత్కాలిక గుడారాలు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరు ఉండరాదని స్పష్టం చేశారు. పిడుగులు పడే అవకాశం ఉండటంతో బహిరంగ ప్రదేశాల్లో, నీటి వనరులు వద్ద, శిథిల భవనాలు వద్ద ప్రజలు ఉండవద్దని పిలుపునిచ్చారు. అత్యవసరమైతే మినహా బయటకు రావద్దన్నారు. ఈ మేరకు అధికారులు మరింత అప్రమత్తమై మంగళవారం ఉదయం నాటికి పునరావాస కేంద్రాలకు తరలించారు. జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకూడదని జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉంది.మండల ప్రత్యేక అధికారులు మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అచ్చట పరిస్థితులను పూర్తి పర్యవేక్షణ చేస్తున్నారు. ఎటువంటి ప్రమాదాలకు, సంఘటనలకు తావు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నారు. పరిస్థితుల అనుకూలంగా లేనప్పుడు వెంటనే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతోంది. పునరావాస కేంద్రాలలో ఆహార పానీయాలు, వసతులను ఏర్పాటు చేశారు. దుప్పట్లను పలుచోట్ల పంపిణీ చేయడం జరిగింది. ఇది ఇలా ఉండగా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు విద్యుత్తు అంతరాయం కలిగినప్పటికీ తాగునీటి సరఫరా అంతరాయం కలుగకుండా ఉండుటకు జనరేటర్ ను సిద్ధం చేసింది. రహదారులు భవనాలు శాఖ పవర్ సాస్ లను సిద్ధం చేసింది. తుఫానుకు రహదారులపై చెట్లు కూలిపోతే తక్షణం తొలగించుటకు సిద్ధంగా ఉంది. వివిధ శాఖలు తమ పరిధిలో అన్ని చర్యలతో సిద్ధంగా ఉన్నాయి.

ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్

పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి - మేడికొండూరు

మొంథా తుఫాన్ ముందస్తు చర్యలో భాగంగా, మండలం లోని పలు గ్రామాలలో పునరావాస కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మండలంలో పలు ప్రాంతాల నుండి ఉపాధి పనుల కోసం వచ్చిన వ్యవసాయ కూలీలను గుర్తించి వారిని పునరావాస కేంద్రాలకు అధికారులు తరలించారు. అందులో భాగంగా పేరేచర్ల, సిరిపురం గ్రామాలలో ఏర్పాటుచేసిన పునరవాస కేంద్రాలను గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలతో మాట్లాడారు. వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ రాత్రికి తుఫాను ప్రభావం ఎక్కువ గా ఉండే అవకాశం ఉన్నందువలన ఏ ఒక్కరూ వెళ్లకూడదని ఇక్కడే ఉండాలని వారికి తెలిపారు. అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవాలని తెలిపారు. పేరేచర్ల నుండి పాలడుగు వెళ్తూ మార్గమధ్యలో మండల కేంద్రమైన మేడికొం డూరు ఎడ్లపాటి నగర్‌లోని లోలెవెల్ బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలిం చారు. మొత్తం మండలంలోని నాలుగు గ్రామాలలో 249 మందిని నాలుగు పునరావాస కేంద్రాలలో తరలించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి జిల్లా పంచాయతీ అధికారి నాగ సాయికుమార్, తహశీల్దార్ జి రాఘవ, ఎంపీడీవో డేవిడ్ ప్రభాకర్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలను సందర్శించిన గళ్ళా మాధవి

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

మొంథా తుపాన్ ప్రభావం దృష్ట్యా పశ్చిమ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంగళవారం సందర్శించారు. తుపాన్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో ప్రజల సౌకర్యాలను పరిశీలించి అధికారులను అవసరమైన సూచనలు చేశారు. తొలుత ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుంటూరు మిర్చి యార్డు, స్థంబాల గరువు పుల్లయ్య మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించారు. అక్కడ తుపాన్ కారణంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలను పరామర్శించి, వారికి అందిస్తున్న ఆహారం, వైద్య సదుపాయాలు, శానిటేషన్ పరిస్థితులు, తాగునీటి వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో 23 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం మిర్చియార్డు, పుల్లయ్య స్కూల్, చిన్మయ స్కూల్ కేంద్రాలు పూర్తిగా నిండిపోయాయి. ఒక్క పుల్లయ్య హైస్కూల్‌లోనే దాదాపు 180 మంది ఉండగా, రాత్రి నుంచే అధికారులు వారికి ఆహారం, టిఫిన్, నీరు వంటి అవసరమైన సదుపాయాలను అందించారు. అన్ని కేంద్రాల్లో కూడా సరిపడా టాయిలెట్లు, శుభ్రమైన త్రాగు నీరు, శానిటేషన్ నిర్వహణ పై ఎమ్మెల్యే గళ్ళా మాధవి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా 36వ డివిజన్ రైలుకట్ట ప్రాంత నివాసితులు పెద్ద సంఖ్యలో ఈ పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్నారని, ప్రజలందరికీ అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సచివాలయ సిబ్బంది, పార్టీ కేడర్, అధికారులందరూ అందుబాటులో ఉన్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. అదే విధంగా నియోజకవర్గ ప్రజలకు ఏ అవసరం వచ్చినా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయంను, నోడల్ ఆఫీసర్లను లేదా స్థానిక కార్పొరేటర్లను సంప్రదించాలని, మేము

వెంటనే స్పందిస్తాం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజలకు భరోసా ఇచ్చారు. తుఫాన్ తగ్గిన వెంటనే డిసిల్టేషన్ మరియు డ్రైనేజ్ క్లీనింగ్ పనులను ప్రారంభిస్తామని, సగంలో నిలిచిపోయిన డ్రైనేజ్, రోడ్డు పనులను పూర్తిచేయడానికి తక్షణ చర్యలు తీసుకుంటామని, ప్రధాన కూడళ్ళ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని హామీనిచ్చారు. ఇప్పటికే ఆర్ఓబీ పనుల కారణంగా ఏర్పడిన ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి పోలీస్ విభాగంతో సమీక్ష జరిపామని,ప్రజలు అవసరం అయితే తప్ప బయటికి రావొద్దని, వర్షాలు ఉన్నంతవరకు ప్రజలు నీటిని కాచుకుని వడపోసి తాగాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.

రైతులకు వ్యవసాయాధికారుల సూచనలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రైతులు ముంపు ఉధృని బట్టి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్తిపాడు వ్యవసాయ అధికారి సుగుణ బేగం అన్నారు. మంగళ వారం ప్రత్తిపాడు, మల్లయ్యపాలెం గ్రామాలలో లాం ఫార్మ్ ప్రొఫెసర్ సైంటిస్ట్ డాక్టర్ సి.శారదా, మండల స్పెషల్ ఆఫీసర్ రవీంద్ర బాబు, ప్రత్తి పంటను, మిరప పంటను పరిశీలించారు. మిరప పంట గురించి డాక్టర్ శారద మాట్లాడుతూ అధిక వర్షాల వలన లోతట్టు ప్రాంతాలలో నీరు నిలబడి మిరప పంట ముప్పునకు గురై నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. అధిక తేమ వలన వేర్ల ద్వారా మొక్కకు అవసరమైన పోషకాలను అందవని చెప్పారు. మిరప పంటలో పొలంలో అధికంగా ఉన్న నీటిని వెంటనే బయటకు పంపించే ఏర్పాటు చేయాలన్నారు. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగదొయ్యాలని తెలిపారు. ఉరకెత్తి తలలు వాల్చినట్లయితే వెంటనే తెరుకోవడానికి లీటరు నీటికి 10 గ్రాములు యూరియా కలిపిన ద్రవణాన్ని వారంలో రెండుసార్లు పిచికారి చేయాలని చెప్పారు. వడలిన మొక్కలకు లీటర్ నీటికి 5 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్ కల్పిన ద్రవణం పిచికారి చేయాలని తెలిపారు. ఇనుపధాతు లోపంతో మొక్కలు పాలిపోయినట్లు కనబడితే పది లీటర్ల నీటికి 50 గ్రాములు అన్న భేదితో పాటు ఒక్క నిమ్మ చెక్క రసం కలిపి పిచికారి చేయా లన్నారు. పైపాటుగా అదనంగా ఎకరానికి 50 కిలోల యూరియా, 25 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్, 200 కిలోల వేప పిండి వేయాలని తెలియజేశారు. సుగుణ బేగం మాట్లాడుతూ ప్రత్తి పొలాల్లో నిలిచిన నీటిని తొలగించి ఎకరానికి 25 నుంచి 30 కిలోల యూరియా, 10 నుంచి 15 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ అదనంగా వేయాలి. వాతావరణ అను కూలించిన వెంటనే పలుమార్లు అంతర కృషి చేయాలన్నారు. పూత, పిందె, కాయ రాలుట నివారణకు నాఫ్తాలిన్ అసిటిక్ యాసిడ్ 1మిల్లీ/4.5లీటర్ నీటికి చొప్పున కలుపుకొని ఒకటి లేదా రెండు సార్లు 10 నుంచి 15 రోజులు వ్యవధిలో పిచికారి చేసుకోవాలని తెలిపారు. అధిక వర్షాల వలన పైరులు మెగ్నీషి యం లోపం వలన ఆకులు ఎర్రబారి ఎండిపోయి రాలిపోతా యనీ, వీటి నివారణకు మెగ్నీషియం సల్ఫేట్ లీటర్ నీటికి 10 గ్రాముల చొప్పున కలిపి 7 నుంచి పది రోజుల వ్యవధిలో పైరుపై పిచికారి చేయాలి. ప్రత్తిలో కాయకుళ్ళు తెగులు,ఆకుమచ్చ తెగుళ్లను నివారించడానికి 3గ్రాముల కాపఆక్సీక్లోరైడను లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. రైతులు సామూహికంగా ఎకరానికి సామూహికంగా ఎకరానికి 10 నుంచి 15 లింగా కర్షణ బుట్టలను పెట్టి గులాబీ రంగు తల్లి రెక్కల పురుగును మాస్ ట్రాపింగ్ చేసి పురుగు నివారణ చర్యలు చేపట్టాలి. గులాబీ రంగు ఉధతిని బట్టి క్లోరి ఫైరి పాస్ 2.5 మిల్లీలీటర్ లేదా కెన్వాలో పాస్ 2.0 మిల్లీలేటర్ లేదా ప్రొఫినోఫాస్ 2.0 మిల్లీలీటర్లు / లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలి పంట వెతిన 100 రోజులు దాటినట్లయితే ల్యాండా సైహలో త్రిన్ 1 మీ.లి / లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. వరి పంటలోనీటిని తొలగించిన తరువాత ఎకరానికి ప్రొపికొనజోల్ 25ఈ. సి. 200మిల్లీ. లీటర్ లేదా హేక్సకొనజోల్ 5 ఈ. సి. 400 మిల్లీ. లీటర్ పిచికారీ చెయ్యాలి అని తెలియజేసారు. కార్యక్రమంలో గ్రామ రైతులు వీఏఏలు నిహారిక, లావణ్య, విహెచ్ఏ కె.గణేష్, నీలంబరం, నాగరాజు,. దివ్యజ్యోతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు

తుపాను ప్రభావంతో అధిక వర్షం వల్ల పొన్నూరు మండలంలోని వెల్లలూరు, పచ్చలతాడిపర్రు, దండమూడి, వల్లభరాయపాలెం, సీతారామపురం గ్రామాలను సహాయ వ్యవ సాయ సంచాలకులు వి.రామకోటేశ్వరి, మండల వ్యవసాయాధి కారి ఆర్ వెంకటేశ్వరావు మంగళవారం సందర్శించారు. వారు వరి పైరు రైతులకు పలు సూచనలు చేశారు. అధికారుల వెంట వ్యవసాయ విస్తరణ అధికార ఐ శ్రీకాంత్ గ్రామ వ్యవసాయ సహాయకులు ఏ భావన, వి వాసవి, సిహెచ్ రూప, ఎంపీఈఓ ఏ సురేష్ బాబు రైతులు ఉన్నారు.

పునరావాస కేంద్రాలను ఎస్పీ పరిశీలన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజక వర్గ కేంద్రంలో మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను ఎస్పివకుల్ జిందాల్ సందర్శించారు. పునరావాసం కేంద్రాల్లో ఉన్న ప్రజలకు అల్పాహారం అందించారు. అనంతరం గదులలో ఉన్న ప్రజలను సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్యసేవలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఆశ్రయం పొందు తున్న ప్రజలకు అందిస్తున్న వసతులు, ఆహారం, వైద్య సేవలు, శుద్ధజల సరఫరా వంటి అంశాలపై సంబంధిత స్పెషల్ ఆఫీసర్ రవీంద్రబాబుతో మాట్లాడారు. ప్రజలకు పునరావాస కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలి. రక్షణ సహాయక చర్యలకు పోలీస్ శాఖ తరపున ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పోలీస్ వారు సిద్ధంగా ఉంటారని, ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అందరూ సమన్వయంతో పనిచేయాలి అని ఎస్పీ సూచించారు. అనంతరం పునరావాస కేంద్రాల్లోని చిన్నారులకు ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించారు. తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గేవరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ, అధికారుల భద్రతా మార్గ దర్శకాలను పాటించి, క్షేమంగా ఉండాలని సూచించారు.

జడ శ్రవణ్ వ్యాఖ్యలపై చట్టపరంగా చర్యలు

ప్రజాశక్తి - మంగళగిరి

జై భీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం మంగళగిరి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన జనసేన ప్రధాన కార్యదర్శులు తమ్మిరెడ్డి శివశంకర్, పెదపూడి విజయ్‌కుమార్, పార్టీ చేనేత వికాస విభా గం ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మీడియా సమావేశంలో ఖండించారు. ఆయనపై చట్టపరమైన చర్యలను చేపడతామని తెలిపారు. 2021 జనవరిలో మత్స్యకార కుటుంబానికి చెందిన మువ్వల నగేష్ అనే ఇంజనీరింగ్ విద్యార్థి హత్య జరిగితే ఇప్పుడు బురదజల్లే కార్యక్రమం చేయడం ఎవరి మెప్పు కోసమని ప్రశ్నిం చారు. మువ్వల నగేష్ కేసులో మొదట నుంచి పోరాటం చేసిం దీ ఇప్పటికీ చేస్తున్నది జనసేన పార్టీ మాత్రమేనని అన్నారు. ఆయన అభిమానించే వైసీపీ ముఖ్య నాయకుని కళ్లల్లో ఆనందం చూడటానికి పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలకు దిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంధకారంలో పొన్నూరు

ప్రజాశక్తి పొన్నూరు

తుపాను కారణంగా నిరంతర వర్షము ఈదురు గాలుల కారణంగా ఇటికంపాడు రోడ్డులో విద్యుత్ తీగలు తెగి పడటంతో పొన్నూరు పట్టణం మరియు పరిసర ప్రాంతం విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారంలో నిండిపోయింది. వర్షం గాలిని సైతం లెక్కచేయక విద్యుత్ శాఖ అధికారులు హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకొని తెగిన తీగలు మరమ్మతులు చేపడు తున్నారు. దీంతో పట్టణం మరియు పరిసర గ్రామాల ప్రజలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముందా తుఫాన్ కారణంగా విద్యుత్ సర ఫరా నిలిచిపోయిన ప్రాంతాలలో ప్రజలు ఓవైపు వర్షం గాలి మరోవైపు విద్యుత్ సరఫరా సైతం లేకపోవడంతో అంధకారంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు విద్యుత్ సరఫరా పునరుద్ధరించేందుకు శ్రమిస్తున్నారు.

విలేకరి మెరిగల జక్రయ్య ఆకస్మిక మృతి

ప్రజాశక్తి - పెదనందిపాడు

కాకుమాను మండల సాక్షి పత్రిక విలేకరి మెరిగల జక్రయ్య మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి ప్రత్తిపాడు వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ బలసాని కిరణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పిచారు. నియోజకవర్గ జర్నలిస్టు యూనియన్ నాయకులు జక్రయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.